ANDHRA JYOTI VIJAYAWADA Regd No. HV1 37

123419

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 17 సంచిక 112 | విజయవాడ అక్టోబరు 24, 1976 ఆదివారం | 8 పేజీలు 40 పైసలు

చందా రేట్లు

దిన పత్రిక	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.	సచిత్ర వార పత్రిక	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
1 నెలకు	9-40	10-00	3 నెలకు	9-75	10-40
3 నెలలకు	28-20	30-00	6 నెలకు	19-50	20-80
6 నెలలకు	56-40	60-00	12 నెలకు	39-00	41-60
12 నెలకు	112-80	120-00			

(ఆంధ్రజ్యోతి)

సారా, బ్రాంది, విస్కి
అలవాటు మాన్పుటకు
ఇంజక్షన్లద్వారా వైద్యము చేయబడును.
ఫోను : 21310
డా॥ యం. వి. సుబ్బారావు M.D. (U.S.A)
తిరుమల వైద్యశాల
మస్తాను దర్గావద్ద, గుంటూరు-4.

రాజ్యాంగం సవరణల సమస్యపై ఢిల్లీలో ముఖ్యమంత్రి సంప్రతింపులు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 23— జాతీయ ప్రధాన్యంగల కీలక సమస్యపై చర్చలకు గాను వార్తమెంటు సమావేశంకానున్న తరుణంలో నేడిక్కడికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పార్టమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రమురామయ్యతో రాజ్యాంగ సంస్కరణలను గురించి కూలంకషమైన చర్చలు జరిపారు.

ఇటీవల విశేష ప్రస్తావనకు వస్తున్న రాజ్యాంగ సంస్కరణల విషయంలో రాజ్యాంగ సవరణ ఏర్పాటు విషయంలో కేంద్రం వైఖరిని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు కేంద్ర నాయకులు వివరించడం జరిగినట్లు తెలుస్తున్నది.

శ్రీ వెంగళరావు శ్రీ సంజయ్ గాంధిని కూడా కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీ వెంగళరావు ప్రధానిని, కాంగ్రెసు అధ్యక్షుని ఎప్పుడు కలుసుకొనేదీ ఇంకా అచ్చితంగా తెలియలేదు.

ఢిల్లీ రాకలోని అంతర్యాన్ని గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన విడవవ్వు నవ్వి "వట్టిగానే వచ్చాను" అన్నారు.

ప్రశ్న : ఎవరి నైనా కలుస్తున్నారా ?

జవాబు : ఇంకా ఎవరీ తలవలేదు

ప్రశ్న : మీ కార్యక్రమం ఏమిటి ?

జవాబు : ఇప్పటికి ఇక్కడే వుంటాను.

రాజ్యాంగ నిర్ణయ సవరణ గురించి విలేకరులు ప్రశ్నించగా ప్రక్కనే వున్న ఆంధ్ర ఎం. పి లను చూపి దీన్నిగురించి పార్లమెంటు సభ్యులు చెప్పారుగాని నాకేమి తెలుస్తుంది? అని చమత్కరించారు.

ఆంధ్ర గెస్ట్‌హౌస్ నిర్మాణానికి చర్యలు

ఇక్కడి 'ఆంధ్ర గెస్ట్‌హౌస్, అదిలోరియం భవనాల నిర్మాణానికి తగిన ఏర్పాట్లు వెంటనే చేయవలసిందిగా ఇక్కడ వున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కమిషనర్‌కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆదేశాలు జారీచేశారు. రాబోయే ఎకరాల నిశాలమైన సభలో ఈ భవనాలు నిర్మిస్తారు రాజధానిని సందర్శించే ఆంధ్రులకు నామమాత్రమైన ఖర్చుతో వసతి సమకూర్చాలని ముఖ్యమంత్రి ఈ విషయమై ఎక్కువ శ్రద్ధచూపుతున్నారని తెలుస్తున్నది

లోకంతీరు

ఇటో వేలం వెర్రి అయిపోయింది. మిమ్మల్ని చూచి వాడు కూడా నేర్చుకున్నాడు కామెంట్రీ వినడం.

రాజ్యాంగ సవరణ విషయంలో పార్లమెంటు అధికారం : ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 23— రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటులోని కాంగ్రెసు పక్షాల సమావేశంలో నేడు స్పష్టంచేశారు

రాజ్యాంగంలో అవసరమైన మార్పులను సూచించే నిమిత్తం రాజ్యాంగ నిర్ణాయక సభ ఏర్పాటు జరగాలని మూడు, నాలుగు రాష్ట్రాలలోని కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలు తీర్మానించిన అనంతరం ప్రధాని ఈ స్పష్టీకరణ చేసిన దృష్ట్యా రాజ్యాంగ నిర్ణాయకసభను వేరే ఏర్పాటుచేయవలసిన అవసరం ఏది లేదన్నదే ప్రధాని అభిప్రాయంగా కన్పిస్తున్నదని కాంగ్రెసు ఎం.పి లు భావిస్తున్నారు.

ఈ సమస్యను సాకల్యంగా పరిశీలించిన వివిధ బృందాల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరమే రాజ్యాంగ సవరణలవిషయంలో పార్లమెంటుకుగల అర్హత విషయంలో ప్రభుత్వం తనఅభిప్రాయాన్ని ఏర్పరచు కొన్నదని ప్రధాని అన్నారు.

ఈ విషయంలో స్వరణ్‌సింగ్ కమిటి చేసిన కృషిని ప్రధాని ప్రశంసించారు.

ప్రధాన నగరాలలో వెంకటేశ్వర స్వామి ప్రసాదం విక్రయం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ అక్టోబర్ 23— ఢిల్లీ, దేశంలోని తదితర ప్రధాన నగరాలలోనివారికి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదం-లడ్డులతో సహా - లభ్యం అయ్యే విధంగా త్వరలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నే డిక్కడి వెలడించారు.

వేంకటేశ్వరస్వామి ప్రసాదం కావాలని చాలమంది అభిలషిస్తుండడం, కావాలని కోరినవారందరికి ప్రసాదాన్ని పోస్టుద్వారా పంపించడం దేవస్థానానికి సాధ్యంకాకపోవడంవల్ల ఈ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రసాదం అందజేసే ప్రత్యేక భక్తులు తమ కానుకలు వేయడానికి వీలుగా హుండీని కూడా ఏర్పాటు చేసారు ప్రసాదంతోపాటు శ్రీ వేంకటేశ్వరస్వామి పెద్ద సైజు చిత్రపటాలు కూడా లభిస్తాయి

ఐరిష్ ప్రెసిడెంట్ రాజీనామా

డబ్లిన్ అక్టోబరు 23— ఐర్లెండ్ ప్రెసిడెంట్ సియర్ బార్ ఒడిల్లహ్ వదనికి విన్న రాజీనామా చేసినట్లు రాజకీయ వర్గాలు ప్రకటించాయి

ఆయన దాలా అనతిష్టాకరమైన వ్యక్తి అని మంత్రి ఒకరు ఆరోపించిన అనంతరం రాజీనామా చేశారు.

ఓడిల్లైహ్ వయస్సు 65 సంవత్సరాలు ఆయన 1974 నుంచి ప్రెసిడెంట్ పదవిలో వున్నారు.

మంత్రి చేసిన విమర్శ వ్యక్తిగతమైన అవమానంగా ఆయన ఎరిగణించారు

రైలుప్రమాదంలోఇద్దరిమృతి

బొంబాయి అక్టోబరు 23— బర్గిగేట్ నుంచి బోరీవిలి వెళుతున్న ఒక శివారు రైలుకు బంద్రా సేవన్‌లో నేడు సంభవించిన ప్రమాదం వలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. 14 మంది గాయపడ్డారు.

రాజ్యాంగ సవరణలపట్ల ప్రతిపక్ష పార్టీల బాధ్యతారహితమైన విమర్శలు

హైదరాబాద్ సభలో కేంద్ర స్టేట్ మంత్రి సయ్యద్ మహ్మద్ ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23— రెండు వాక్కుల దోరణిలో రాజ్యాంగ సవరణలను ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నవని కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ సయ్యద్ మహ్మద్ గర్హించారు.

న్యాయవాదుల మహాసభను ప్రారంభిస్తూ ఇటీవల ఢిల్లీలో సవరణల పట్ల వచ్చిన విమర్శలకు సమాధానం చెప్పారు

రెండు రోజులపాటు జరిగే ఈ సభకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. పేదవారికి న్యాయసహాయాన్ని అందించడంలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే తక్కువ తీసుకోవాలని, మధ్యప్రదేశ్ ఆదర్శంగా పెట్టుకోవాలని మంత్రి పేర్కొన్నారు

కొంత న్యాయశాఖ మంత్రి శ్రీ ఆపిపాషా స్వాగతం పలికారు,

డాక్టర్ సయ్యద్ మహ్మద్ తమ సుదీర్ఘోపన్యాసంలో ప్రతిపక్షాల విమర్శల పట్టి ఖండించారు.

1972 ఎన్నికలవలన కాంగ్రెసు రాజ్యాంగాన్ని మార్చే హక్కు లభించిందని. అప్పటి ఎన్నికల ప్రణాళికలో ఈ విషయం స్పష్టంగా ఉపహరించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు

ప్రాథమిక హక్కుల ఆదేశిక సూత్రాల మధ్యగల వివాదంలో. సామాజిక ప్రాధాన్యత నిచ్చే ఆదేశిక సూత్రాలకే తమ పార్టీ ఆగ్రహాబలాలం ఇస్తున్నదని ఆయన స్పష్టం చేశారు

బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ప్రతిపక్ష పార్టీలు అధికారంలోవుంటే తమకు వ్యతిరేకంగా జాతి విద్రోహక చర్యలకు ఎవరైనా వాల్పడితే సహిస్తారా అని శ్రీ సయ్యద్ ప్రశ్నించారు.

ట్రిబ్యునల్స్ విధానంపై విమర్శలను ప్రస్తావించి ఇదివరకు అదాయంఉన్న అప్పీల్ ట్రిబ్యునల్ విస్తృతిగా పని చేసేదని ఇక ముందుకూడా ఇలాంటి సంప్రదాయమే కొనసాగగలదని అన్నారు

రాష్ట్రపతిని కీలుబొమ్మ చేస్తున్నారని కాపేవు సర్వాధికారాన్ని ఇస్తున్నారని మరి కొంతసేపు ప్రతిపక్షాలు గోల పెట్టడం చూస్తే ద్వంద్వ విధానం స్పష్టపడుతుందని ఆయన అన్నారు.

రాజకీయవాదులు మనుకోవడానికి కాంగ్రెసువారు సిగ్గుపడడంలేదు. రాజకీయావసరాల దృష్ట్యా ప్రవర్తించక తప్పదని ఆయన వక్కాణించారు.

అడ్వకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి న్యాయవిధానంలో జాప్యాన్ని తొలగించాలని. జడ్జీలకు సైనోగ్రాఫ్ విధానాన్ని అఖిల భారత న్యాయ విధాన సంఘాన్ని నియమించాలని. ఒక అపీల్‌కు మించి వుండరాదని. న్యాయ విధానం తెలిసిన వారని ట్రిబ్యునల్స్‌లో నియమించాలని సూచించారు న్యాయ ఎందాయతీలను ఏర్పరచడానికి సమయం రాలేదని మన గ్రామాలలోని కక్షిదారు అందుకు అనుకూలమని ఆయన అన్నారు

శ్రీ యస్ పాల్ కపూర్ మాటాడుతూ

[మిగతా 3 వ పేజీలో]

రాజధానివర్గాల భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23— ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి ఉదయం విమానంలో ఢిల్లి వెళ్ళారు. పాయంత్రానికి గాని, రేపుగాని తిరిగి రాగలరని అనుకొంటున్నారు.

అకస్మాత్తుగా ఈ ప్రయాణం జరగడానికి పరిస్థితులైన కారణం అధికార పూర్వకంగా తెలియకపోయినా రాజ్యాంగ సవరణల విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరిని అధికార వర్గంలో మంత్రివంటివారు జరపాలని ముఖ్యమంత్రి భావించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ ఏ.ఐ.సి.సి.ల సంయుక్త సమావేశం త్వరలో జరుగుతుంది ఆ సమావేశంలో రాజ్యాంగ సవరణలపై చర్చ జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్ ఏ.ఐ.సి. కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ ఇటీవల సమావేశమై రాజ్యాంగ సవరణల గురించి చర్చించాయి. రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ప్రస్తుత పార్ల

(మిగతా 3 వ పేజీలో)

భద్రతామండలికి ఇండియా ఎన్నిక

న్యూయార్క్, అక్టోబర్ 23— వచ్చే జనవరి ఒకటి నుంచి రెండేళ్ళపాటు భద్రతా మండలి సభ్యత్వానికి భారతదేశాన్ని సమితి జనరల్ అసెంబ్లీ ఎన్నుకొన్నది.

జపాన్ సభ్యత్వ కాలం పూర్తి కావడంతో ఆ దేశం స్థానే ఇండియా ఎన్నికైనది.

1977 సంవత్సర కాలంలో ఇండియా పాకిస్తాన్‌లు రెండు భద్రతా మండలి సభ్యదేశాలుగా వుంటాయి 1977 సంవత్సరాంతంలో పాకిస్తాను సభ్యత్వ కాలం ముగుస్తుంది.

గత ఆగస్టులోనే ఆసియా దేశాల గ్రూపు సమావేశమై ఇండియా అభ్యర్థిత్వానికి ఆమోదించడంతో మొన్నటి ఎన్నిక కేవలం లాంఛనం మాత్రమే.

మంగోలియా. పిలిప్పీన్స్‌కూడా పోటీకి తలపెట్టాయి కాని. ఆసియా గ్రూపు సమావేశంలోనే తమ సంకల్పాన్ని విరమించుకొన్నాయి.

వాతావరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23— రాయలసీమ మినహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో అనేక చోట్ల వర్షాలు ఉష్ణోగ్రత నార్మల్‌కు మించి వున్నది.

వచ్చే 48 గంటలలో రాయలసీమలోను నెల్లూరు. ప్రకాశం గుంటూరు. కృష్ణా జిల్లాలలోను చెదురు మదురుగా వర్షాలు పడవచ్చునని వాతావరణ శాఖ విడుదల చేసిన ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

భద్రాచలం. హనుమకొండ జమ్మూ రామగుండంలలో 98 డిగ్రీలగరిష్ఠ నమోదు ఉష్ణోగ్రత రికార్డయింది.

తిరుపతి దేవస్థానం బంగారం నిల్వల అమ్మకానికి సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ అక్టోబరు 23— తిరుపతి దేవస్థానం వద్ద వున్న సుమారు ఏడు కోట్ల రూపాయల విలువగల బంగారం నిల్వలను మార్కెట్‌లో విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం దేవస్థానానికి అనుమతి ఇచ్చింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడి విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించి బంగారం నిల్వలను విక్రయించగా వచ్చిన మొత్తాన్ని బ్యాంకులో నిల్వచేసి వడ్డీ రూపంలో వచ్చిన మొత్తాన్ని దేవస్థానం తన కార్యక్రమాలకు వినియోగిస్తుందని అన్నారు

దేవస్థానం రిజర్వునిధులను పరిశ్రమల అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు లోగడ సూచించిన విషయం పాఠకులకు విదితమే అయితే ఆలస్యంలో ఈ సూచనవల్ల కొంత వ్యతిరేకత కనిపించినా ఇప్పుడు ఈ విధంగా ఎలాగైనా పారిశ్రామికాభివృద్ధికి వినియోగపడే సూచనలు కన్పిస్తున్నాయి.

బంగారం అమ్మకాలవల్లవచ్చిన మొత్తాన్ని తిరుపతి దేవస్థానం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన బ్యాంకులో డిపాజిట్ చేస్తుంది ఈ మొత్తాన్ని పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడిగా లభ్యం చేయడానికి ఆ బ్యాంకు తన సమ్మతిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తుంది.

(మిగతా 3 వ పేజీలో)

సంఘర్షణ దృక్పథం విడనాడి, సమైక్యంగా కృషి: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23- "మనజాతీయ జీవన మంతటిలోను సంఘర్షణ దృక్పథాన్ని విడనాడాలని. సమైక్యంగా నిర్మాణానికై కలసి పని చేయడం. "నేర్చుకోవలసిందని" ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడి ఉద్బోధించారు

అఖిలభారత ఆంగ్లో-ఇండియన్ సంఘం శతవార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ భాషా సందిగ్ధమైన దురభిప్రాయాలు గతంలో తలెత్తాయని. "సహకారభావంతో జరిపే కృషిని పెంపొందించడానికి ఇప్పుడు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని అన్నారు.

"మన జాతీయ జీవనమంతటిలోను సంఘర్షణా తత్వాన్ని మనం విడనాడితేనే సమైక్యంగా నిర్మాణానికై కలసి పని చేయడం నేర్చుకోవాలి" అని ప్రధాని అన్నారు,

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆంగ్లో ఇండియన్ ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, అల్పసంఖ్యాక వర్గాల శ్రేయస్సువల్ల ప్రభుత్వ ఆసక్తిని ప్రధాని పునరుద్ఘాటించారు.

అల్పసంఖ్యాక వర్గాలపట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపడం అవసరం. అన్యమతాలపట్ల సహనం అనే దేశంలో పాచీన సంప్రదాయమే అయినా సర్వకాలాల్లో ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకోవడం అవసరం అని ప్రధాని అన్నారు

భారతదేశం అనేది అనేక రంగులు, ఒకదాని పరనవ మరొకటి అమరి వుండి సుందర చిత్రంగా రూపొందిన అనేక వంటిది వివిధభాగాల ప్రత్యేక వ్యక్తిత్వాలు నశించనీయక తరహాకు చెందినదికాదు. అంగచేతనే తిన్న జాతులు, మతాలు, భాషా వరాలమధ్య సామరస్యం వెలకొన్నది అని ప్రధాని అన్నారు.

విజ్ఞాన భవన్‌లో ఈ సమావేశంలో ప్రసంగించడానికి ప్రధాని విచ్చేసినప్పుడు ప్రసంగం ముగిసినప్పుడు సభలోని వారంతా లేచి నిలబడి కరతాళధ్వనులు చేశారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఎ.ఇ.టి. బారో స్వాగతం చెప్పారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ ఫ్రాంక్ అంథోని ప్రసంగిస్తూ అల్పసంఖ్యాక వర్గాలపట్ల న్యాయబద్ధమయిన విధానాన్ని అవలంబించినందుకై కాంగ్రెస్ పార్టీకి వివాదలర్పించారు. ఇదివరలో. గాంధి నెహ్రూ ఇప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి "సెక్యులరిజాన్ని పార్టీ లక్ష్యంగా రూపొందించారని ఆయన అన్నారు,

శ్రీ ఆంధ్ర మిత్ర సాహిత్య సాంస్కృతిక సంఘం
సంస్థ ప్రఖ్యాతిగాంచిన సుప్రసిద్ధ నర్తకి
శ్రీమతి సుమతి కౌశల్, ఎం.ఎ
బృందం ద్వారా సమర్పించు
అపూర్వ భరతనాట్య-కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలు
గుంటూరు శ్రీ వెంకటేశ్వరవిజ్ఞాన మందిరంలో నేటిసాయంత్రం
గం. 6-30 లకు
సకాలంలో జరుగనున్నది గనుక బి. పి. డి. వర్గీకరణ రీత్యా వర్గీకృత అనుమతి పత్రాలుపొందిన కళాభిమానులు అనుమతి పత్రాలతో అర్ధగంట ముందుగానే విచ్చేసి ఆ యా సంబంధగల స్థానాలను అలంకరించ గోరుతున్నాం. వివరములకు, ఫోనులు : 20870 మరియు 22285, 22412, 22782.

శ్రద్ధాంజలి
బొంబాయి విమాన ప్రమాదంలో మరణించిన కళాభిమాని శ్రీ కందిమళ్ళ ఆదినారాయణకు మా శ్రద్ధాంజలి.
వారి ఆత్మ శాంతిని కోరుతూ మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం.
ఇట్లు,
కె. నారాయణమూర్తి
డా॥ కళాదిమళ్ళ జయమ్మ
మారెళ్ళ శ్రీరామదేవ్, పి.ఆర్.మోహన్
ఎ. శివరామసింగ్, మర్రి జగన్నాథం
చల్లా రామకోటేశ్వరరావు
సోమేపల్లి సాంబయ్య
ఇంటూరి వెంకయ్య
సోమేపల్లి వెంకటేశ్వర్లు
విడదల సాంబశివరావు
పి. రామమోహన్

శ్రద్ధాంజలి!
శ్రీ మాదల బుల్లెయ్య
(శ్రీ లక్ష్మి టుబాకో కంపెనీ భాగస్థులు)
శ్రీ కందిమళ్ళ ఆదినారాయణ
(కందిమళ్ళ రాఘవయ్య & కంపెనీ, చిలకలూరిపేట)
11-10-76 న బొంబాయి విమాన ప్రమాదంలో స్వర్గస్థులైన
శ్రీ మాదల బుల్లెయ్య మరియు శ్రీ కందిమళ్ళ ఆదినారాయణగార్లకు
మా శ్రద్ధాంజలి
శ్రీ జయలక్ష్మి టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
మంగళగిరి రోడ్
గుంటూరు
శ్రీదేవి టుబాకో కంపెనీ
కొత్తపేట
గుంటూరు
బెస్ట్ ఇండియా టుబాకో సప్లయర్స్
కొత్తపేట
గుంటూరు
శ్రీ వెంకటరమణ టుబాకో కంపెనీ
మంగళగిరి రోడ్
గుంటూరు
డీలక్స్ ఏజెన్సీస్
కొత్తపేట
గుంటూరు
శ్రీ మాదల గోపాలరావు అండ్ కంపెనీ
మంగళగిరి రోడ్డు
గుంటూరు
కొమ్మినేని వెంకటేశ్వరరావు & కంపెనీ
మంగళగిరి రోడ్
గుంటూరు
ఆలూరి కోటయ్య & కంపెనీ
మేనేజింగ్ పార్టనర్ : ఆలూరి భాస్కరరావు
నగరంపాలెం - గుంటూరు
మాదల వెంకటేశ్వరరావు
మంగళగిరి రోడ్
గుంటూరు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సాయం పాఠశాలలు

దేశం జనాభాలో అక్షరాస్యులు

గ్రామాలలో నివసిస్తున్నారు. అందువల్ల ఏ అభివృద్ధి పథకమైనా గ్రామాలను దృష్టిలో పెట్టుకునే రూపొందించడం జరగాలి. గ్రామాభివృద్ధిని మించిన దేశాభివృద్ధి లేనేలేదు.

ఇది విద్యారంగానికి కూడా వర్తిస్తుంది. ఇటీవలి కాలంలో మనదేశంలో విద్యాభివృద్ధి గణనీయంగా జరిగినమాట నిజమే. అక్షరాస్యత అపారంగా పెరిగింది. కడచిన పదేళ్ళలో జరిగిన విద్యాభివృద్ధి కారణంగా ఈనాడు దేశంలో అక్షరాస్యుల శాతం సుమారు 35 వరకు వెళ్ళింది. ఈనాడు పాఠశాలలలోని విద్యార్థుల సంఖ్య సుమారు పది కోట్లు.

ఇది ఏ విధంగా చూచినా గణనీయమైన అభివృద్ధిగానే పేర్కొనాలి. అయితే, ఇదే సమయంలో మరొక విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. మన దేశం జనాభా 61 కోట్లకు పైబడింది. వీరిలో మూడింట దాదాపు రెండువంతుల మంది ఇంకా చదువను, వ్రాయను నేర్వనివారే కావడం ఎంతైనా శోచనీయ పరిస్థితి.

చదువులు కేవలం ఉద్యోగాలు చేయడానికి నన్న భావం మన దేశంలో మొదటి నుంచి ఎక్కువ. మన దేశంలో విద్యావ్యాప్తి జరగవలసినంతగా జరగకపోవడానికి ఇదొక కారణం. నిజానికి చదువులు ఉద్యోగాల నిమిత్తమే కాదు వ్యవసాయంతో సహా ఏ వృత్తిలోని వారికైనా విద్యా గంధం అత్యవసరం కూడుతున్న రోజులివి. పాశ్చాత్య దేశాలు అన్ని విధాలుగా పురోగమించడానికి ముఖ్య కారణం అవి నూటికి 91 వంతులకు పైగా అక్షరాస్యతను సాధించడమే.

విద్యపట్ల తృష్ణింభావం ఇప్పటికీ మన గ్రామాలలో చాలా ఎక్కువ. కనుకనే మన అక్షరాస్యత శాతం పెరగవలసినంత ఎక్కువగా, వేగంగా పెరగడం లేదు. ఇదేవిధంగా విద్య పురుషులకు అవసరమైనంతగా స్త్రీలకు అక్కరలేదన్న భావం కూడా మన దేశంలో పూర్తిగా తొలగిపోలేదు. కనుకనే మన జనాభాలో అక్షరాస్యులైన పురుషుల శాతం సుమారు 46 కాగా, స్త్రీలలో అది 22 శాతానికి లోపు మాత్రమే.

గ్రామాలలో విద్యా వ్యాప్తి ఎక్కువగా జరగకపోవడానికి ఒక కారణం గ్రామాల జనాభా దాదాపు పూర్తిగా వ్యవసాయంలో నిమగ్నమై వుండడం. గ్రామాలలో ప్రధాన వృత్తి వ్యవసాయం కావడంవల్ల. పాఠశాలకు హాజరుకావగిన వయస్సులో వున్న బాల బాలికలలో హెచ్చు మంది వ్యవసాయంతోనే నిమగ్నులై వుండడం కూడా సహజం. ఈ కారణాన వారిలో ఒకవేళ కొందరు విద్యాభ్యాసం పట్ల కుతూహలంకొద్దీ పాఠశాలలో చేరినప్పటికీ, ఒకటి రెండు తరగతుల తర్వాత పలువురు చదువుకు స్వస్తి చెప్పడం జరుగుతున్నది.

మన దేశంలో, ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో విద్యకు సంబంధించినంతవరకు ఎదుర్కొనవలసి వస్తున్న సమస్య ఇదే. కనీసం ప్రయిమరీ దశనైనా చేరకుండా మధ్యలోనే చదువును విరమించుకుంటున్న బాలబాలికల సంఖ్య చాలా హెచ్చుగా వుంటున్నది

ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని, ప్రత్యేకించి గ్రామాలలో దీన్ని పరిష్కరించడానికి సరైన ఉపాయాన్ని అన్వేషించవలసి వుంది. ఇందుకు ఒక మార్గం సాయంకాలాలలో నడిచే పాఠశాలలను విరివిగా స్థాపించడం వ్యవసాయపు పనులు దాదాపుగా పగటి వేళలలో జరిగేవే కనుక. అవి ముగిసిన తర్వాత వ్యవసాయదారుల పిల్లలు చదువుకొనడానికి వీలు కలిగించడానికి ఇట్టి పాఠశాలలు అవసరం.

ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలోను ఒక్కొక్క జిల్లాకును ఎంచుకుని, దానిలోని గ్రామాలలో ప్రయోగాత్మకంగా సాయం పాఠశాలలను నేల కొల్పుతున్నట్లు విద్యామంత్రి మొన్న వెల్లడించారు. నిజానికి ఇందులో ప్రయోగాత్మకతగా ఆచరించి చూడవలసిన దేమీ లేదు. ఇది ఏవో కొన్ని గ్రామాలకేపరిమితమై వుండవలసిన అవసరం లేదు. నిధులను బట్టి, అవకాశాలను బట్టి ప్రతి గ్రామానికి విస్తరించవలసిన పథకం. అట్టి విస్తరణ జరిగిననాడుగాని, పాఠశాలలకు హాజరు కాదగిన వయస్సులోని బాల బాలిక లందరికీ ప్రాథమిక విద్యను నిర్బంధం చేయాలన్న జాతీయ ధ్యేయం నెరవేరదు.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ బర్తరఫ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 23— ఉద్యోగానికి సరవరి లంచానికాని అనేకమంది అభ్యర్థుల వద్ద నుంచి అందం తీసుకున్నదన్న పేరుపై మార్కెటింగ్ శాఖ మాజీ డైరెక్టర్ (వస్తుతం వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్) శ్రీ. నున్నారావును పదవి నుంచి తొలగించారు.

కొన్ని సంవత్సరాల క్రితం గోదావరి జిల్లాలో యూత్రాల స్థానాన్ని మొదలైన పాట విషయంలో అనుకూలం చూపించడానికి ఆ సంస్థలు అర్జించే లాభాలలో పెద్ద మొత్తాలను అందంగా తీసుకొన్నట్టు కూడా ఆయనపై నేరంమోపడం జరిగింది

రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ ఈ కేసు దర్యాప్తు చేసింది. క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి ట్రిబ్యునల్ నిర్ధారణ జరిపింది.

వర్షమాపకదేశాలకు గ్రీనను నుంచి వచ్చే సంవత్సరం అదనపుసొమ్ము అధిక సహాయంతో హెచ్చుభాగం ఇండియాకు సమకూరగలదని కామన్వెల్త్ వ్యవహారాల శాఖ మంత్రి పెల్లడించినట్టు లండన్ వార్త.

హైదరాబాదు క్రికెట్‌కు నాయకుడు జయసింహ

రైల్వేజట్లపై రంజీట్రోఫీ నాకౌట్ స్థాయి పోటీ జరుగుతున్నది. హైదరాబాద్ జట్టు పరిస్థితి దాదా విషమంగా వుంది. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత వచ్చివ్యక్తిదు 53 పరుగులకు అనగా జట్టు అప్పటికే ఎనిమిది వికెట్లను హైదరాబాదు జట్టు కోల్పోయింది.

రంజీట్రోఫీ నిబంధనల ప్రకారం మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత పొందిన జట్టు గెలిచినట్టు పరిగణించడం జరుగుతుంది. గట్టి జట్టు రెండు తలపడినప్పుడు మూడు రోజుల వ్యవధి రెండేసి ఇన్నింగ్స్ ఆడడానికి దాలాసార్లు పరిపోదు కనుక ఈ నిబంధన వర్తింప జేస్తారు.

మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత రైల్వే జట్టుకు దాయపెపోయింది కనుక హైదరాబాదు జట్టు పరిస్థితి దాదా విషమంగా వుంది. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత వచ్చివ్యక్తిదు 53 పరుగులకు అనగా జట్టు అప్పటికే ఎనిమిది వికెట్లను హైదరాబాదు జట్టు కోల్పోయింది.

రంజీట్రోఫీ నిబంధనల ప్రకారం మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత పొందిన జట్టు గెలిచినట్టు పరిగణించడం జరుగుతుంది. గట్టి జట్టు రెండు తలపడినప్పుడు మూడు రోజుల వ్యవధి రెండేసి ఇన్నింగ్స్ ఆడడానికి దాలాసార్లు పరిపోదు కనుక ఈ నిబంధన వర్తింప జేస్తారు.

మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత రైల్వే జట్టుకు దాయపెపోయింది కనుక హైదరాబాదు జట్టు పరిస్థితి దాదా విషమంగా వుంది. మొదటి ఇన్నింగ్స్ లో ఎన్నో పరుగులు చేయవలసి వుంటుంది. ఆ పరుగులు చేయకపోతే ఈ అభిప్రాయం నిజం పురిలో పాతుకుపోయింది.

అదే విషయం ఇటీవల ఏబుడు కప్పి సన్నాహం జయసింహతో ప్రస్తావించగా. క్రికెట్‌లో విజయం ముఖ్యమేకాని, అధ్యక్షం కూడా తోడుకావాలని అన్నాడు. తనకంటూ ప్రత్యేకమైన బాణీలో ఎత్తుగడలేవీ రేపగా కూడా ఆయన అంటాడు. పరిస్థితులను బట్టి తాను నిర్ణయాలు గైకొంటానని. అదృష్టంకూడా కొంత వుంటుందని ఆయన అభిప్రాయం.

అన్నిసార్లు అన్ని ఎత్తుగడలూ సవలం కావు. ఆయన ఇందుకు ఒక ఉదాహరణ చెప్పాడు. ఏబుడు రంజీ ట్రోఫీ పోటీలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్ తేడాపై ఆంధ్రతో ఓడిపోయింది.

మొయినుద్దౌలా విజయంతో తన జీవిత వాంఛ అయిన రంజీ ట్రోఫీని సాధించాలని ఆశలుదీరిన జయసింహకు మొదటి పోటీలోనే ఆంధ్రపై ఈ విధమైన అనుకోని అవాంతరం ఎదురయింది.

హైదరాబాద్ క్రికెట్ కెప్టెన్ శ్రీ జయసింహ

కర్మం వస్తుందని జయసింహ ఆశించాడు. ఆంధ్రను తేలికగా పోటీ చేసి, ఆ తర్వాత బోనస్ పాయింట్లకోసం ఢాటీగా బ్యాటింగ్ చేసే అవకాశం తన జట్టుకు కల్పించాలని ఆయన ఊహించాడు కాని మరుసటి రోజు వర్షం రావడం. అందవాడా తల్లి క్రీడుడు కావడం జరిగింది. అందుకే ఆయన అదృష్టం తోడు కావాలంటాడు నిజమా జీవితంలోనైనా క్రికెట్‌లోకూడా ఈ అదృష్టం అనేది ప్రధానపాత్ర వహిస్తుంది.

నిజానికి నిజమా తారలకు, క్రికెట్ క్రీడా కారులకు దాలా పోలికవుంది. ఇది అస్పష్టాన్ని నమ్ముకోవడం ఒక్కదానిలోనే కాదు నిజమా తారలకు మించిన గామరీ కొందరు క్రికెటర్లకు వుంది. (తారలే పలువురు క్రికెటర్లకు ప్యాన్లు) అటువంటి వారిలో జయసింహ ఒకరు.

జయసింహ పట్టుదలకు ప్రతీక. ఇటీవల కనుక ప్రత్యర్థిని పదులకు 37 ఏళ్ళ వయసులో రెండు దశాబ్దాలకు పైగా క్రికెట్ అనుభవం కలిగిన జయసింహ హైదరాబాద్ క్రికెట్‌కు "జీవం" ఎంటవాడు ఇంత సుదీర్ఘమైన నాయకత్వ అనుభవం వున్నవారు దేశంలో అనుదు హనుమంత సింగ్ వంటి వారు ఒకరిద్దరు వున్నప్పటికీ ఇంత పేరు, ప్రతిభ ప్రత్యేకత ఆపాదించుకున్నవారు తక్కువ

జయసింహ రక్తంలోక్రికెట్ జీర్ణించుకుపోయిందని పలువురు తరచు అభిమానంతో అభివర్ణిస్తుంటారు. 1954-55లో ఆంధ్రపై రంజీ పోటీలో హర్షపడంతో జయసింహ హైదరాబాద్ క్రికెట్‌లో స్థానం సంపాదించుకున్నాడు. వాలాగేళ్ళలో సేనాయకత్వం స్వీకరించి ఇప్పటికీ ఎంతో మంది ప్రతిభావంతులైన క్రికెటర్లకు కేంద్రస్థానమైన హైదరాబాదులో ప్రముఖ వ్యక్తి వహిస్తున్నాడు

జయసింహ నాయకత్వంలో హైదరాబాదు జట్టు రంజీట్రోఫీ సెమీ ఫైనల్స్‌కు అయిదుసార్లువచ్చుకుంది రెండు సార్లు ఫైనల్‌కు చేరుకుంది. రంజీట్రోఫీని హైదరాబాదుకు తెచ్చిపెట్టాలన్న కోరిక జయసింహలో ఇంకా అలాగే వుంది.

జయసింహ ఏకాకి బ్యాటింగ్ అయినా చేయగలడు బ్యాట్ చేయగలడు. సమర్థుడైన నాయకుడు దాలా సార్లు ఇండియాకు ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గాను కూడా వ్యవహరించాడు ఇటువంటి ఆల్‌రౌండ్ నిపుణత ప్రపంచంలోనే అరుదు జయసింహ సంపూర్ణమైన ఆల్‌రౌండర్.

రంజీ ట్రోఫీలో జయసింహ క్రికెట్ సంవత్సరమే అయిదువేల పరుగులు (17 సెంచరీలు) దాటి దేశంలో ఇటువంటి కొద్ది మందిలో ఒకరు అయ్యారు. 260 మైగా వికెట్లు తీసుకున్నారు. రంజీ పోటీలో ఆయన అత్యధిక స్కోరు 259 పరుగులు (బెంగాల్ మీద).

1959-60 లో ఇంగ్లండ్‌పై టెస్ట్ జీవితాన్ని ప్రారంభించిన జయసింహ తనను ఆస్ట్రేలియాకు ప్రత్యేకంగా పిలిపించిన సందర్భాన్ని మరువలేనిదని అంటాడు ఆస్ట్రేలియా వెళ్ళిన వెంటనే 74 పరుగులు. ఆ తర్వాత సెంచరీ చేయడం తనకు ఎన్నటికీ మరువరాదని కూడా ఆయన అంటాడు. టెస్ట్‌లో జయసింహ రెండువేలకు పైగా పరుగులు చేశాడు. (మూడు సెంచరీలు)

లెక్కలు చూపి జయసింహ గొప్పవడం ఎలాగెత్తి చెప్పడంకంటె యువతరంలో ఆయన కలిగిస్తున్న ఉత్సాహం గొప్పదని చెప్పాలి. తన చేతులతో శిక్షణయిచ్చి ఉపాయాలు చెప్పి ఎంతో మందిని పైకి తీసిన జయసింహ ప్రతిపోటీలో తాను ఎంతోకొంత కొత్తవిషయం నేర్చుకుంటానంటాడు నిస్సంగా పొందుగా. కాలదు పైకెత్తి స్టయిల్‌గా కనిపించే జయసింహ ఎదుటగా కూర్చుని మాటాడినపుడు వినయశీలి.

ఆంధ్రజట్టు ప్రతికకు ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు తెలివారు. రెండేళ్ళ నాటికి. ఇప్పటికీ ఆంధ్రజట్టు దాలా మారిపోయిందని ఇదివరకటివలె తేలికగా తీసుకోలేమని ఆయన అన్నాడు.

క్రికెట్ నుంచి విరమించడం అనేది వచ్చే ఏడాది పరిస్థితులపై ఆధారపడి వుంటుందని ఆయన అభిప్రాయం తాను ఏ విధంగానైనా క్రికెట్ రంగానికి సన్నిహితంగా వుండడానికి. సేవచేయడానికి సిద్ధమేనని ఆయన అంటాడు. జయసింహ క్రికెట్‌తో అలిసిపోయినట్టు కనిపించడం అందులో క్రికెట్ నుంచి ఆయన విరమించవలసిన అవసరం వెంటనే లేదు ఇకముందా విరమించితే తప్ప!

—ఐ. వి. ఆర్.

1976 అక్టోబర్ 24 ఆదివారం	1976 అక్టోబర్ 25 సోమవారం
శ్రీ సలనామ సంవత్సర కార్తీక శుక్ల పాడ్యమి: ఉ 6-06 వ్వాతి: ఉ 8-09 వ: మ 2-05 సు 3 30 కు వి: 7 13-18 విజ: తె 5-18	శ్రీ సలనామ సంవత్సరే కార్తీక శుక్ల తదియ: రా 11-07 ఆనూరాధ: రా 2-45 వర్జ్యం: ఉ 8-53 నుంచి 10-18 వరకు

వార్తలలోనివ్యక్తి

సాల్ బెల్లో

ఈ సంవత్సరం ఇప్పటివరకు ప్రకటించిన నోబెల్ బహుమతులన్నీ అమెరికన్‌లకే మెరుగు ఆశ్చర్యం కలిగిస్తుంది. మొన్నటి సాహిత్య బహుమతి కూడా అమెరికన్ నవలారచయితకు—సాల్ బెల్లోకు— లభించింది. నోబెల్ బహుమతులకు అర్హులైన వారు అమెరికాలో తప్ప మరెక్కడా లేకపోవడం ఆశ్చర్యకరమే. అయితే సాహిత్య బహుమతి కూడా అమెరికన్ నవలారచయితకు—సాల్ బెల్లోకు— లభించింది. నోబెల్ బహుమతులకు అర్హులైన వారు అమెరికాలో తప్ప మరెక్కడా లేకపోవడం ఆశ్చర్యకరమే. అయితే సాహిత్య బహుమతి దానికి అర్హుడు కాదని ఎవరూ అనలేరు. కడచిన మూడు దశాబ్దాలుగా అమెరికాలో ప్రచురితమైన నవలా రచయితలలో ఆయన ఒకరు

జన్మతః సాల్ బెల్లో యూదీయుడు క్విబెక్ (కెనడా)లో 1915 లో జన్మించాడు. చికాగో, నిస్కాన్సిన్ యూనివర్సిటీలలో చదువుకున్నాడు. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో మర్చంట్ మెరైన్‌లో పనిచేశాడు

హార్పర్స్ బజార్ న్యూయార్కర్, ఎస్క్వయిర్ మొదలైన పత్రికలలో అతడు తరచుగా తన రచనలు ప్రచురిస్తూ వుండేవాడు ప్రిన్సిటన్ మిన్నెసోటా, చికాగో యూనివర్సిటీలలో అధ్యాపకుడుగా పనిచేశాడు.

అతడు తన ముందితరంవారైన హెమింగ్వే స్టీన్‌బెక్ సింక్లేర్ లూయిస్, థెరెల్ మొదలైన వారి కోవకు చెందినవాడు

1944 లో సాల్ బెల్లో మొదటి నవల "డాంగింగ్ మాన్" వెలువరించాడు. అతని రెండవ నవల "ది విక్టిమ్" 1947 లో ప్రచురితమైంది.

కాని అతనికి పేరు తెచ్చిన నవల "ది ఎడ్వెంచర్స్ ఆఫ్ ఆగీమార్చ్" దీనికి 1954 లో నేషనల్ బుక్ అవార్డు వచ్చింది 1956 లో "సీక్విడే" 1959 లో "హెండర్సన్ ది రెయిన్‌కింగ్" అనే మరి రెండు నవలల తర్వాత 1961 లో రచించిన "హెర్జోగ్" నవలతో అతని కీర్తి ఎక్కడ స్థాయిని చేరుకున్నది. ఈ నవల వున్నట్టుండి బెస్ట్‌సెలర్ అయింది. అతని ఇటీవలి నవల "మిస్టర్ సామ్లర్స్ ప్లానెట్" కూడా అంతే పేరు పొందింది.

ఈ నాటి అమెరికన్ నవలా రచయితలలో కవితాకర్తనికి, విశ్లేషణకు తెలివి పాలీబెల్లోనే ప్రధానంగా విమర్శకులు పేర్కొంటారు అతని నవలలలో పాత్రకంటె భావాలు ప్రముఖ స్థానం ఆక్రమిస్తాయి. అతని ప్రధాన పాత్ర లప్పుంటలో రచయిత కనిపిస్తాడు. ఆ పాత్రలు నిరంతరం ఏదో తాత్విక సంఘర్షణలో కొట్టుకుపోతూ వుంటాయి ఆధి నవయంలో ఆ పాత్రల వ్యక్తులు తమను తాము బయటినుంచి చూసి అందనీ వేనుకుండుబుట్టినట్టుగా వుంటాయి అనిపిస్తుంటాయి "వైతన్య ప్రవంట" (స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్) విధాన ప్రభావం కూడా వున్నట్టు కనిపిస్తుంది.

ఇది "హెర్జోగ్" నవలలో బాగా స్పష్టమవుతుంది. ఈ నవలలో ప్రధాన పాత్ర హెర్జోగ్ మళ్ళ నిమిత్తి లేని వాడుగా స్మురిస్తాడు అతనికి పెదవుల జరుగుతున్న కథ లోపల జరుగుతున్న కథ జమిలిగా నడుస్తూ వుంటాయి తన అంతస్సంఘర్షణను వ్యక్తంచేయడానికి అతడు అందరికి ఉత్తరాలు వ్రాస్తూ వుంటాడు. అమెరికా ప్రెసిడెంట్‌కు దివంగత నేతానుకు చనిపోయిన ఐదుగురు ప్రతికిష్టున్న స్నేహితులకు. ప్రెడ్ హాయిల్ ఎడ్వర్డ్ టెల్లర్ వంటి శాస్త్రవేత్తలకు, హైడెగర్ వంటి తాత్వికులకు వినోబాభావే వంటి ఉద్యమ నాయకులకు ఎవరికి పడితే వారికి అతడు మనస్సులోను, చిట్టు కాగితాలపైకూడా ఉత్తరాలు గిరికిస్తూ వుంటాడు. "ఎ తెర్ వాండాలీ" చిత్రంలో వ్యక్తిగాని మృత, చన్నపిల్ల దుర్గన్ తనను ఎంత గాయపరిచి-చాయో వివరించాలని ప్రయత్నిస్తాడు అయితే వేదనాపూరితమైన కథనంలో నున్న తమపై హాస్యాన్నికూడా పొదివ్వడం పాల్ బెల్లో పద్ధతి

"మీరు రచయిత కావడం కాక ఇంకా ఏమేమి కావలచుకున్నారు?" అని ఒకవారి ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు "ఈ ప్రశ్న వానవాయను వాపాయు కాక ఇంకా ఏమేమి కావలచుకున్నావు అని అడిగినట్టుంది" అని సాల్ బెల్లో సమాధానం.

కొత్తఇంగ్లీషు పుస్తకం

ప్రభుత్వం, సమాజం

ప్రసిద్ధ భారతీయ సాంఘిక శాస్త్రవేత్త డాక్టర్ ఏ ఆర్ దేశాయ్ అభివృద్ధిస్తూ ప్రాచీన దేశపు వ్యాసాల సంకలనమే "సేవ అండ్ సొసైటీ ఇన్ ఇండియా" అన్న పుస్తకం (వాపులర్ ప్రకాశన, 30వ, తారేవ్‌రోడ్డు బొంబాయి-34 వెల 40రూపాయలు)

వివిధ గొప్పలకోసం, పదవులకోసం ఎన్నో సంవత్సరాలక్రితం వీటిని వ్రాసిన, వీటిలో రెండు సమానాంశాలు వున్నాయి ఆలోచనలో ఏకత్వం వివరణలో వైవిధ్యం.

ఈ వ్యాసాలలో డాక్టర్ దేశాయ్ తనకు తాను వేసుకొని, కొన్ని ప్రశ్నలు:

(1) పంజాబు రాష్ట్రమంటే ఏమిటి? (2) ఒకప్రక్క పెలబడిదారీ రాజ్యంతోను, మరొక ప్రక్క సోవియట్ రాజ్యంతోను అది ఎక్కడ విభేదిస్తుంది? (3) ఆవరణలో పంజాబు రాష్ట్రమనేది గుప్త పెట్టుబడిదారీ విధానం వేటిలో పూర్తిగా పరిణమించలేదా?

(4) వారి మౌలిక ప్రజాస్వామ్యం ఒక రాజకీయ వ్యవస్థగా ప్రజల హక్కుల విస్తృతికి, కొనసాగింపుకు దోహదం చేస్తుందా?

ఇలాంటి ప్రశ్నలకు డాక్టర్ దేశాయ్ తన దృక్పథం నుంచి సర్వాంగసుందరంగా ఇందులో సమాధానం మిచ్చారు. భారతదేశంలోని రాజకీయాలను, అభివృద్ధి కార్యక్రమాలను భౌతిక భౌతికవాద దృక్పథం నుంచి పరిశీలించాలని ఆయన వాదిస్తున్నారు.

డాక్టర్ దేశాయ్‌వంటి ప్రముఖ సాంఘిక శాస్త్రవేత్త కేవలం తన భావాలను స్పష్టంగా చెప్పినంత మాత్రాన భావాలను ఇతరులను కూడా ఆయన ఆలోచనా ప్రేరేపితులను చేయాలి. తన ఇతర గ్రంథాలలోనే దీనిలో కూడా ఈ రెండవ ప్రయోజనాన్ని ఆయన సాధిస్తాడు.

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్‌గా హువా నియామకం: రేడియో పీకింగ్ ధ్రువీకరణ

టోక్యో అక్టోబరు 23— చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్‌గా నైపక వ్యవహారాల కమిషన్ ఛైర్మన్‌గా హువాకో-ఫెంగ్‌ను నియమించినట్లు రేడియో పీకింగ్. అధికార సిద్ధాంత పత్రికలు సోమవారం నిన్న ప్రచురించాయి

మావో త్సే తుంగ్ యొక్క ఏకైక వారసుడు. మరి ముఖ్యుడు అయిన రాడికల్ మిత్రులను "పార్టీ వ్యతిరేక ముఠా" అని మొదటి ఎత్తుగడ ఆ రేడియో ఆ పత్రికలు ప్రకటించాయి. ఆ ముఠాను అణచివేసినట్లు కూడా తెలియజేశాయి.

హువా నాయకత్వానికి మద్దతుగా పీకింగ్‌లో జరుగుతున్న నిరసన ప్రదర్శనలు జరుగుతున్న సమయంలో రేడియో పీకింగ్ ఆ వార్తను ప్రసారంచేసింది

"పార్టీ ప్రధాన్య అధికారాలను దివంగత మావో త్సే తుంగ్ తనకు అప్పగించినట్టు పార్టీ వ్యతిరేక ముఠాను అణచివేసినందుకు హర్షం ప్రకటించడానికి రెండవ రోజున నిన్న కూడా పీకింగ్‌లో ప్రదర్శనలు జరిగాయి

వారి వ్యతిరేక ముఠాగా వారి ప్రధాన చైర్మన్ వాంగ్-హుంగ్-వెన్ ఉప ప్రధాని చాంగ్-చున్-చియావో, ప్రధాన విదేశాంగ వ్యవహారాల మంత్రి యావో-యి-వెన్ వున్నారు.

అయితే వారు ఏరిదమైన కుట్రలు పన్నారు. ఆ కుట్రదారులను ఏమి చేయబోతున్నది ఆ వివరాలలో తెలియజేయలేదు పలువురు వారిని వ్యతిరేక ముఠా అని మాత్రం పేర్కొన్నాయి.

వారిని చైర్మన్‌గా హువా ఎప్పుడు, ఎలా ఎన్నికైనదీ తెలియజేయలేదు ప్రధాన మంత్రిగా ఎవరినైనా నియమించినదీ లేనిదీకూడా తెలియజేయలేదు

అయితే పీకింగ్ రేడియో చేసిన ప్రసారం హువా వారిని అధ్యక్షుడుగా పన్నికివిట్టు చేసిన అధికారం ప్రధాన కమిషన్ వార్తా సంస్థ ఒక నివేదికలో తెలియజేసింది

ఇలా వుండగా వారు మెటు సాయి సంఘటనార్థక్షుడు ఉపే మొన్న నిర్బంధ అధికారి రిపబ్లిక్, కాంగ్ ప్రజారిపబ్లిక్ రాయబారుల అధికారి యాయిన ఎత్రాలను స్వీకరించినట్టు కూడా రేడియో పీకింగ్ ప్రసారం చేసింది.

షాంఘైలో ప్రదర్శనలు

హాంకాంగ్, అక్టోబరు 23— కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడుగా హువాకో-ఫెంగ్ నియామకంపై హర్షం వెలువెత్తుతూ షాంఘైలో గత రెండు రోజులలో 40 లక్షల మందికి పైగా ప్రజలు ప్రదర్శనలు జరిపినట్లు రేడియో పీకింగ్ నేడు ప్రసారం చేసింది. వగా రాలు మోగిస్తూ, నినాదాలు చేస్తూ క్రమశిక్షణతో వారు వీధులలో ఎర్రజెండాలు జరిపినట్లు ఆ వార్తాసంస్థ తెలియజేసింది

జెనీవాలో ఇయాన్ స్మిత్‌తో బ్రిటిష్ ప్రతినిధి రిచర్డ్ చర్చలు

జెనీవా అక్టోబరు 23— ఇక్కడ ఐక్యరాజ్యసమితికి చెందిన కేంద్ర కార్యాలయంలో రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌తో రొడీషియా భవిష్యత్తును గురించి జెనీవా చర్చలకు అధ్యక్షత వహిస్తున్న ఐక్యరాజ్యసమితిలోని బ్రిటిష్ రాయబారి ఐవరీ రిచర్డ్ నిన్న చర్చలు జరపడంతో రొడీషియాపై మహాసభ ప్రాథమిక దశ ప్రారంభమైంది.

ఆ చర్చలు 90 నిమిషాలపేపు కొనసాగాయి ఆ చర్చల వివరాలపై ఇయాన్ స్మిత్ వ్యాఖ్యానించకుండా అమెరికా ఉదేశాల మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్‌తో మేజారిటీ పరిపాలన విషయంపై తాను కుదుర్చుకొన్న ఒప్పందంలోని ఏ భాగాన్నైనా మార్చివేస్తే తిరిగి మొదలుకు వస్తుందని ఒప్పందాన్ని గమక భగ్నం జేస్తే అ తా తగ్గమైపోతుందని స్మిత్ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల లోపల మెజారిటీకి పరిపాలన అప్పగిస్తానన్న వాగ్దానం నుంచి వెనక్కు తగుతానని స్మిత్ హామీ ఇచ్చినట్టుగా చెప్పారు.

కిసింజర్‌తో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ఎత్తివేయడానికి తాను సుముఖుడని నెవిన అయిన అన్నారు.

మహాసభలో వాళ్ళనే బ్రిటిష్ ప్రతినిధులతో తమ సంబంధాలు యింతవరకుగానే వున్నాయని. ఆఫ్రికన్ నాయకులు ఇక్కడికి వచ్చినప్పుడు తనతో చర్చలు జరపాలని వారు కోరినట్టయితే ప్రయోజనకరంగా వారితో చర్చలు జరపడానికి తాను సిద్ధమేనని స్మిత్ తెలియజేశారు.

మహాసభ విషయంలో బ్రిటిష్‌వారి పరిస్థితిలోగాని రొడీషియావారి పరిస్థితిలోగాని మార్పులేదని రిచర్డ్ తెలియజేశారు. అయితే చర్చలు ఉపయోగకరంగాను, నిర్మాణాత్మకంగాను వున్నాయని ఆయన చెప్పారు

రొడీషియా భవిష్యత్తుపై మహాసభ అక్టోబరు 28వ తేదీన ప్రారంభమౌతుంది ఇప్పుడు జరుగుతున్నవి ప్రాథమిక చర్చలు.

బోట్‌స్వానానుంచి ఇద్దరు పరిశీలకులు

గాబరోనే బోట్‌స్వానా అక్టోబరు 23 స్వేతజాతి ప్రభుత్వంతో జరుగుతున్న పోరాటంలో ముందుభాగంలోవున్న అయిదు ఆఫ్రికా దక్షిణ మండల దేశాలలో ఒకటైన బోట్‌స్వానా జనీవా మహాసభకు ఇద్దరు పరిశీలకులను పంపిస్తున్నట్టు నిన్న ఇక్కడి ప్రకటించారు.

న్యూఢిల్లీలో దీపావళి

న్యూఢిల్లీ అక్టోబరు 23— ఢిల్లీలో నిన్న దీపావళి విందుకార్యక్రమాలు ఉత్సాహాలు వెల్లివిరిశాయి

నిన్న ఉదయంనుంచి కూడా బాణాసంచా రంగురంగుల నూతన దుస్తులు ధరించి బాణసంచా పేల్చుతూ, కేరింతలు కొడుతూ తిరుగుతుంటే, పెద్దలంతా ఒకరికొకరు పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహితులతో కాలక్షేపం చేశారు

జాతీయ ఉత్సవాల పౌర సంఘంవారు రాష్ట్రపతిభవన్‌లో నిర్వహించిన వేడుకలలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆయన సతీమణి బేగం అబిదా అహ్మద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజాంత జీవనాన్ని గడపవలసిందిగా ప్రజలను శ్రీ అహ్మద్ ఉద్బోధించారు.

దేశప్రజల పరోగతికి సౌభాగ్యానికి ఇటువంటి అవకాశాలను వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు.

గృహాలను కాంతిమంతం చేసుకోవడంతో పాటు మనస్సులలోవున్న చెడుభావాలను తొలగించుకుని, విద్వేషాలను హృదయాలతో ప్రజాంత జీవితాలు కొనసాగించవలసిందిగా శ్రీ అహ్మద్ కోరారు.

శ్రీ అహ్మద్ క్రొవ్వు పత్తిని వెలిగించడం ద్వారా రాష్ట్రపతి భవనంలో కార్యక్రమాలు ప్రారంభమయినాయి

తనకు శుభాకాంక్షలు అందజేయడానికి వచ్చిన అనేకమందికి శ్రీ అహ్మద్ చిరునవ్వుతో స్వాగతం ఎలికారు.

రాష్ట్రపతి భవనంలోని సెనెక్ సిబ్బంది పౌర సిబ్బంది రాష్ట్రపతి శ్రీ అహ్మద్‌కు నిన్న ఉదయమే దీపావళి శుభాకాంక్షలు చెప్పజేశారు

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ బేగం అబిదా అహ్మద్ కలిసి మరుసటి రోజు రాష్ట్రపతి శ్రీ బి. డి జట్టి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నివాసాలకు వెళ్ళి వారిద్దరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తన కుమారుడు శ్రీ సంజయ్‌గాంధీ తోను ఇద్దరు మనవరులతోను ఉన్న రాష్ట్రపతి నివాసానికివెళ్ళి ఆయనకు దీపావళిశుభాకాంక్షలు చెప్పారు

అనేకమంది మంత్రులు రాజకీయ నాయకులు తదితరులు ప్రధానికి శుభాకాంక్షలు చెప్పారు

జనవాక్యం

చిత్తూరు జనరల్ ఆసుపత్రి దుస్థితి

చిత్

సలాల్ సమస్యపై చర్చల్లో మరింత పురోగతి

—సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— సలాల్ ప్రాజెక్టు నిర్మాణం సమస్యపై ఉభయ పక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అన్వేషించడానికి జరుపుతున్న చర్చలలో ఇండియా పాకిస్తానీలు పురోగతిని సాధించినట్లు కన్పిస్తున్నది.

ఉభయ దేశాల విదేశాంగ శాఖ కార్యదర్శుల మధ్య రెండవసారి జరిగిన సంప్రతింపులు అనంతరం నేడు సంయుక్త ప్రకటన వెలువడింది.

సలాల్ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యాంశాల విషయంలో ఒకరి అభిప్రాయాలపట్ల మరొకరికి చక్కటి అవగాహన కల్పించడంలో ఈ చర్చలు విజయవంతమైనట్లు ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

అయితే ఈ విషయానికి సంబంధించిన కొన్ని అంశాల విషయంలో మరింత పరిశీలన అవసరమని ఉభయ దేశాల ప్రతినిధులు అంగీకరించారు. ఈ పరిశీలనలు పూర్తికాగానే తిరిగి చర్చలు జరపాలని నిర్ణయించారు.

ఈసారి జరిగే చర్చలలో ఉభయదేశాలకు సంతృప్తికరంగా వుండే పరిష్కారాన్ని సాధించగలవన్న ఆశాభావాన్ని భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జగత్ మెహతా వ్యక్తం చేశారు.

ఢిల్లీ చర్చలవలెనే ఈ చర్చలుకూడా సుహృద్భావ వాతావరణంలో జరిగినట్లు శ్రీ మెహతా ఆశాభావం కూడా సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది. మిగిలిన అభిప్రాయ భేదాలు పరిష్కారానికి చిత్తశుద్ధితో జరుగుతున్న కృషివల్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

శ్రీ మెహతా వివరణ

ఈ చర్చల అనంతరం నేడిక్కడకు తిరిగివచ్చిన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా విలేకరులతో ప్రసంగిస్తూ ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు ప్రయోజనకరంగా, సఫలప్రదంగా జరిగాయని అన్నారు.

వివాదాంశాలన్నింటిని పరిష్కరించుకోవడం సాధ్యంకాకపోయినా ఈ సమస్యకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన సాంకేతికాంశాల పరిశీలన జరిగిన అనంతరం చర్చలు కొనసాగించాలని అంగీకరించడం జరిగిందని కూడా శ్రీ మెహతా అన్నారు.

ఈసారి చర్చలు ఢిల్లీలో జరుగగలవని శ్రీ మెహతా పేర్కొని ఈ చర్చలకు తేదీ నిర్ణయం ఇంకా జరగలేదని అన్నారు.



తిరువతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి కరెస్పాండెన్స్ కోర్సుల భవనానికి యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ శ్రీ సతీష్‌చంద్ర శంకుస్థాపన చేసినప్పటి ఫొటో. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వచ్చిదానందమూర్తిని కూడా ఫొటోలో చూడవచ్చు.

ప్రధానితో ఒరిస్సా మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ అక్టోబరు 21— ప్రస్తుతం ఇక్కడవున్న ఒరిస్సా మంత్రులు ముగ్గురు తమ రాష్ట్రంలోని వ్యవహారాలపై ప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలు జరిపారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీడి. కె బరువా, యూత్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి అంబికాసోని శ్రీ సంజయ్ గాంధీలతో కూడా వారు చర్చలు జరిపారు.

ఫరక్కా వివాదంలో జోక్యానికి ప్రపంచం బ్యాంకి విముఖత

వాషింగ్టన్, అక్టోబర్ 23— దేశాల మధ్యగల ఏదీ జలాల వివాదాలలో, ఉభయ పక్షాలు సహాయానికై అర్థిస్తే తప్ప ప్రపంచ బ్యాంకి జోక్యం చేసుకోరాదనే విధానాన్ని అనుసరిస్తుంది.

ప్రపంచ బ్యాంకి అధికారులు ఈ విషయాన్ని స్పష్టపరచారు.

గంగానదీ జలాలపై ఇండియాతో తమకుగల వివాదంలో ప్రపంచ బ్యాంకినిఇరికించడానికి బంగ్లాదేశ్ ఇటీవల యత్నించింది.

పిడుగుపడి లోయ వివాదం పూర్తిగా భిన్నమైనదని భారత, పాకిస్తాన్‌లు రెండూ ఆ సందర్భంలో బ్యాంకి సహాయాన్ని అభ్యర్థించాయని బ్యాంకి అధికారులువివరించారు

రెండుదేశాలమధ్య వుండే ఏదీజలాల వివాదాలలో ప్రమేయంవల్ల గతంలో కలిగిన అనుభవాల దృష్ట్యా వాటిలో ప్రమేయానికి బ్యాంకి అధికారులు విముఖంగా వున్నారు. అంతే కాక ఈ వివాదాలపై చర్చలు కొనసాగుతూ వుండవని.

బ్యాంకి అధ్యక్షుడు రాబర్ట్ మాక్నమారా, ఇతర అధికారుల బృందం వచ్చేనెల 2 వ వారంలో ఢాకాకు రానున్నారు.

జింటా నగరాలలో సినిమాలు

తెలుగు: సంగం, రీగల్ ప్యారడైజ్. తూర్పువడమర సుదర్శన్ 70 ఎం.ఎం. మీరా. చిత్రాణి: మనిషి రోడ్డున పడ్డాడు ప్రభాత్, అంజలి: మహాత్ముడు కమల్ అలంకార్: ఆదివాస్సు-అనందలు శాంతి రాజేశ్వరి: సుప్రభాతం వెంకటేశ్వర. అజంతా: మొగవాడు దీ ఎక్: పొదుగింటి పుల్లకూర. బసంత్: మాదైవం. అప్సర: పొగరుబోతు సాగర్: రక్త సంబంధం నోబుల్, జగత్: భక్త కన్నప్ప. బాలాజి: సుమత అమర్: మన్మథలీల. విజయలక్ష్మి: సంపూర్ణరామాయణం.

హిందీ: వసరంగ్. సుర కోదస. ప్రభాత్, సుదర్శన్ 35 ఎం ఎం పకీరా విక్రాంతి. సంగీత: ఏక్ సే బఢ్‌కర్ ఏక్ అల్కా. మనోహర్: గీత్ గాతా చల్. రామకృష్ణ 35 ఎం.ఎం: ఛత్ పోర్. రామకృష్ణ 70 ఎం ఎం పోలి డ్రీం ల్యాండ్: యారీజిందాబాద్. దిలాల్-సంతాన్, రాయల్ అర్జున్ పండిత్. అశోక్: బజాంగ్‌బలి. జ్యుమిత్. మెహబూబా. వ్యాలెస్ కశ్మకష్ వైట్‌లైన్ ఆషా, మొగలె ఆజం. అత. గుప్తా. కల్పన. సత్య. బాబాజీ. ప్రకాష్ ఆఫ్ రహస్ మహల్ సన్యాసి. మినర్వా గునాహోంకా దేవత

ఇంగ్లీషు: శ్రీనివాస: ఎంజర్ దిద్రాగన్ నటరాజ, స్లీపర్ పాజా దిటెన్‌కమాండ్ మెల్బ్స్ లిబర్టీ సిద్ధార్థ లైట్‌హౌస్ అవర్ మూన్ ఇన్ జమైకా.

ఉదయం ఆటలు: తెలుగు: సంగం దిబ్బపుకోళ్లకు దాసోహం. ప్రభాత్ అప్సర మాస్టర్‌కిలాడి అలంకార్: అనేకపు శాంతి రివాల్వర్‌రాణి రాజేశ్వర్: వింతసంసారం దీపక్: జయంమనది కమలీ: ఆత్మీయులు రహత్ మహల్: సువర్ణసుందరి నోబుల్: కొలేటికావురం.

హిందీ: అశోక్: కాలాపాని దిల్లాద్: శక్తికానామ్‌గాంధి. వ్యాలెస్: మూన్‌మూన్. విక్రాంతి: ప్యారీ కారిస్తా జ్యుమిత్: నీలి కమల్. స్కైలైన్: మదుహోష్

ఇంగ్లీషు సంగీత్: లవ్‌పోరీ లత: ది బ్రెయిన్.

తమిళం: నటరాజ్. వెంకటేశ్: అన్నక్కిలి. అజంతా: వంతట్టం. ప్రభాత్. లిబర్టీ అనివర్సిటింగం.

మలయాళం: క్యామ్: అవాసం బిస్పాయం క్రీ.ల్యాండ్: అనవర సం. స్కైలైన్: దయం.

కన్నడం: బసంత: బిలిహెందితి.

స్వయంగా వాసెక్టమీ చేసుకున్న డాక్టరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 23— విశాఖ జిల్లాలో ఒక డాక్టరు స్వయంగా వాసెక్టమీ ఆపరేషన్ చేసుకున్న ఉదంతం ఒకటి విన్న ఇక్కడి తెలియవచ్చింది. దేశంలో ఈ శస్త్రచికిత్సను స్వయంగా చేసుకోవడం ఇదే ప్రథమం.

విశాఖ పట్నంజిల్లా మాడుగుల పంచాయతీ సమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యశాఖాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ బి. చిన్ని కటుంబ నియంత్రణను విస్తృతంగా ప్రచారం చేస్తుండేవారు. వాసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవడానికివచ్చినవారిలో అనేకమంది తాము ఆపరేషన్ చేయించుకున్నామా అని ప్రశ్నించడంతో ఆలోచన్ని ఆపుకోలేక తాను ఇతరులకు మార్గదర్శకంకావాలన్న ఆకాంక్షతో ఆపరేషన్ చేయించుకోవడానికి వేరే డాక్టరు వద్దకు వెళ్ళారు సమయానికి ఆ డాక్టరు క్యాంపు లేకపోయారు. తన మానసిక పరిస్థితిని అదుపులోకి తెచ్చుకోలేని డాక్టర్ చిన్ని ఆవేశంతో ఒక పదునైన బ్లేడు తీసుకొని, స్వయంగా శస్త్రచికిత్స చేసుకున్నారు. ఈ శస్త్రచికిత్స విజయవంతమయింది. "మనసుంటే మార్గముంటుంది డాక్టర్ చిన్ని అన్నారు. తదనంతర ఆయన 60 వాసెక్టమీ ఆపరేషన్ చేశారు. ఎప్పుడూ జరుగు పెటువంటి ఈ సంఘటనను గురించి విన్న సమీప గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఆయనను చూసి ఏరామర్శించి వెళ్ళారు.

పై ఉపన్యాసాన్ని విశాఖ జిల్లా పబ్లిసిటి ఆఫీసర్ శ్రీ హుండీలీక్ వెంకటేశ్వర "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేశారు.

రచయితలచే బాలసాహిత్యం

రాష్ట్ర సాహిత్య అకాడమీ పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23— రవీంద్రుడు వ్రాసిన "బాల సాహిత్యం" పథకంలో అత్యుత్తమంగా ఎన్నికైన రచనకు 1001 రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్టు రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఒక ఎత్తికా ప్రకటనలో తెలియజేశారు.

"సాహస గాథలు" శీర్షికన 16 సంవత్సరాలలోపు బాలలకు ఉపయుక్తమయ్యే ఈ రచనల ఎంట్రీలు వచ్చే ఏప్రిల్ 30వ తేదీ వరకు పంపవచ్చును. ప్రాథమిక 7వ పేజీలకు తక్కువ కాకుండా వుండాలనికూడా వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లెబనాన్‌లో ప్రశాంతి

బీరూట్, అక్టోబరు 23—క్రైస్తవ వీర మణులు అరబ్ దేశాలు చేసుకొన్న ఒప్పందం అమలులోకి వచ్చిన రెండవ రోజున్న లెబనాను అంతటా దాదాపు ఒక్కటుపాకి కూడా పేలలేదు.

లెబనాన్‌లోని కేంద్ర ఉత్తర ప్రాంతాలలో ప్రత్యర్థి వర్గాల మధ్య అప్పుడప్పుడు సంఘర్షణలు జరిగినప్పటికీ, క్రైస్తవ వీర మణ ఒప్పందం అమలు జరుగుతున్నట్టుగా కన్పిస్తున్నది. లెబనాన్‌లో అంతర్యుద్ధం ప్రారంభమై 18 నెలలు అయ్యింది. ఇంతకు ముందు అటువంటి ఒప్పందాలు 54 జరిగాయి. ఇప్పటిది 55వ ఒప్పందం. అతవాద మితవాద వర్గాలు ఒప్పందాన్ని మొట్టికాయలు వేస్తూ బాగా అమలుజరుపుతున్నాయని మితవాదుల రేడియో కేంద్రం ప్రచారం చేసింది

కేంద్రమంత్రి ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాంగం ప్రజలకు ఉపయోగ పడేదిగా ఉండాలని అన్నారు.

న్యాయమూర్తులను సంస్కరించవలసిన సమయం వచ్చిందంటూ, సాక్షులను, ముద్దాయిలను గుండెల తరబడి నిలబెట్టి బాధించే పద్ధతికి స్వస్తి చెప్పాలని, అలహాబాద్ హైకోర్టులో స్వానుభవంవల్ల ఇది చెబుతున్నానని ఆయన అన్నారు. న్యాయవాదులు దేశ ప్రగతిలో భాగస్వాములౌతున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు.

అఖిలభారత న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. కె నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెంటనే న్యాయ సహాయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

నల్గొండ జిల్లాలో మిల్లర్ల లెవీగా 40 వేలటన్నుల ధాన్యం

—సేకరణకు నిర్ణయించినట్టు కలెక్టరు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నల్గొండ, అక్టోబరు 23— రానున్న 'ఖరీఫ్' కాలంలో 40 వేల టన్నుల ధాన్యాన్ని 'మిల్లర్స్ లెవీ' క్రింద సేకరించడానికి నిర్ణయించినట్టు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగరత్నం మొన్న జరిగిన రైస్ మిల్లర్స్ సమావేశంలో వెల్లడించారు.

బాయిల్డ్ యూనిట్స్‌ను పెట్టి ఆడుపట్టి కరణ చేసే మిల్లర్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ 80 శాతం ఆర్థిక సహాయం చేస్తుందని, ఇంకా జిల్లా యంత్రాంగం వారికి అన్ని విషయాలలో సహకరిస్తుందని ఆయన చెప్పారు.

భారత ఆహార సంస్థవారు స్టాంటర్డ్ ధాన్యానికి అయిదురూపాయలు ప్రీమియమ్ ఇవ్వగలరని కలెక్టరు వివరించారు.

బంజారాల సభ

నల్గొండ అక్టోబరు 23— హరిజనులతో సమానంగా బంజారాలకు అన్ని హక్కులు కల్గించవలెనని జానపదకళ్యాణ శ్రీ తిప్పన కృష్ణారెడ్డి మొన్న జరిగిన తాలూకా లంబాడీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ విజ్ఞప్తిచేశారు.

శ్రీ సూర్యనాయక్ స్వాగతం పలికారు. లంబాడీల వేషభాషలు పూర్తిగా మారవలెనని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీ మదనదాసు అన్నారు. శ్రీ జె. గోపాలరెడ్డి లంబాడీలు చదువుకొనక పోవుటవలన ఎదుర్కొంటున్న కష్టనష్టాలను వివరించారు. తండాలలో దీపం పరిస్థితిని శ్రీ బక్కునాయక్ తమ ప్రసంగంలో వివరించారు.

సర్వశ్రీ రాగ్యానాయక్, హిమానాయక్ హర్యానాయక్, సంతులనాయక్, రఘువీరరెడ్డి, భజ్జపంతులు తదితరులు కూడా సభలో లంబాడీ సమస్యలను వివరిస్తూ ప్రసంగించారు. శ్రీ జాన వందన సమర్పణం చేశారు.

లయన్స్ క్లబ్బు

నల్గొండ అక్టోబర్ 23— ఏదో ఒక సేవ చేయవలెనే తపనపడ్డవారెలయన్స్ క్లబ్బులో సభ్యులుగా చేరవలెనని డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్బు గవర్నర్ శ్రీ ప్రేమరాజ్ శాంతిలాల్ లాంటియా మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కోరారు. నల్గొండలో ఇప్పటివరకు లయన్సు క్లబ్బు చేసిన పని పతకాలను అయన పరిశీలించి ప్రశంసించారు.

జగిని ప్రేమయ్య పరామర్శదినం చదివారు. కొలత అధ్యక్షుడు డాక్టరు లక్ష్మీనరసయ్య స్వాగతం పలికారు. కార్యదర్శి డాక్టరు అమరేంద్రరావు వివేదికను సమర్పించారు.

శ్రీ రామమోహనరావు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. మహమూద్ అలీ, శ్రీ దేవరాజన్ కూడా ప్రసంగించారు. శ్రీ సూర్యప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

తెలుగు, ఉర్దు కవి సమ్మేళనంలో పోలీసు సూపరింటెండెంటు శ్రీ పెద్దిరెడ్డి, గవర్నర్ శ్రీ శాంటియా పాల్గొన్నారు.

పోలీసు క్వార్టర్స్ ఆవరణలో 2,500 రూపాయల ఖర్చుతో నిర్మించిన మంచినీటి ట్యాంకుకు శ్రీ శాంటియా ప్రారంభోత్సవం చేశారు.

ఉపాధ్యాయుల సంఘం

నల్గొండ, అక్టోబరు 23— ఇటీవల జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం నల్గొండ జిల్లా శాఖను ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ టి. లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యక్షులు, శ్రీ జి. బుచ్చిరెడ్డి, శ్రీ డి. రాములు. కార్యదర్శి: శ్రీ జి. కొండల్‌రెడ్డి. ఉపకార్యదర్శులు: సర్వశ్రీ కె గోవర్ధన, వెంకటనారాయణ, వి సత్యనారాయణరెడ్డి. కోశాధికారి శ్రీ జి నారాయణ, రాష్ట్ర ప్రతినిధి: శ్రీ పి. లక్ష్మారెడ్డి

శేష అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ మాట్లాడుతూ ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు పరితంగా నిత్యావసర వస్తువుల ధరలు యాభై శాతం వరకు తగ్గిపోయాయని ప్రకటించినట్టు తిరువనంతపురం వార్త.

హైదరాబాద్‌లోని హోమియో కళాశాల కర్నూలుకు తరలింపు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 23— హైదరాబాదులోని "పాటి శ్రీరాములు ప్రభుత్వ హోమియో కళాశాల"ను కర్నూలుకు తరలిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్టు తెలుస్తున్నది.

ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని, అతి త్వరలో ఈ కళాశాలకు కర్నూలులో ప్రారంభోత్సవం జరుగుతుందని కూడా తెలుస్తున్నది. రాయలసీమ అభివృద్ధి బోర్డు దీని ఖర్చులు భరిస్తుంది. కాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకులతో బాటే బడిలో అవుతారు విద్యార్థులను నగరంలోగల "జయసూర్య హోమియో కళాశాల"కు మార్చవచ్చు.

1972లో నగరంలోగల రెండు హోమియో కళాశాలను ప్రభుత్వం స్వీకరించింది.

పాటి శ్రీరాములు హోమియో కళాశాలను తరలించే దమ్ము లేదని కాపసవలలో ప్రభుత్వం హామీ ఇచ్చింది కూడా. అందుకు భిన్నంగా ప్రస్తుతం ఈ నిర్ణయం తీసుకోవడానికి ఏవో బలీయమైన కారణాలుండాయని భావిస్తున్నారు.

రాజధానివర్గాలభావన

[1వ పేజీ తరువాయి]

చెంటను రాజ్యాంగపరిషత్తుగా మార్చాలని సూచించింది.

పంజాబ్ పి.పి.సి: కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కూడా సమావేశమై రాజ్యాంగ పరిషత్తును సమావేశపర్చాలని తీర్మానించాయి హరియానా కూడా అలాంటి తీర్మానం ఆమోదించింది

బీహార్ అత్త విస్పష్టమైన రీతిలో సూచించలేదుగాని రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు వివిధ అంశాలను ముసాయిదా రచన సంఘాలు ఎప్పటి పరిశీలించి యాలోచించినట్లుగానే ఇప్పుడు వివిధ అంశాల పరిశీలనకు రచనకు సంఘాలను ఏర్పరుచుకోవాలని సూచించింది.

రాజ్యాంగం "ప్రజల రాజ్యాంగం"గా తయారు కావాలని పంజాబ్ సూచించగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రస్తుత పార్లమెంటును రాజ్యాంగ పరిషత్తుగా మార్చు చేయాలని విజ్ఞప్తి చేసింది.

ద్రవిడనాడు సమాఖ్యారం ప్రకారం రాజ్యాంగానికి సంకల్పించిన సవరణలన్నిట్ల మహారాష్ట్ర కూడా హర్షం వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. అలాగే త్రిపుర మరికొన్ని రాష్ట్రాలు కూడా హర్షం వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాల లెజిస్లేచర్ పార్టీలు పి. పి. సి. లు విభిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేసిన దృష్ట్యా ఈ సమస్యపై అభిప్రాయవర్గం ఆదేశాలను పొందడానికి ఢిల్లీ వెళ్ళడం సముచితమని ముఖ్యమంత్రి భావించినట్టు కూడా తెలుస్తున్నది.

ఈ నెల 26 వ తేదీ సాయంత్రం వాల్గు గంటలకు రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ పి. పి. సి. సభ్యులు 40 మందికి ఆహ్వానాలు పంపారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా రాజ్యాంగ సమస్యలపై విషయనిపుణులైన ఇద్దరు లాయర్లను కూడా ఆహ్వానించినట్టు. వివరణలు అవసరమైనపుడు వారి సహాయం పొందగలరని తెలుస్తున్నది

ఇక్కడ అందుతున్న వార్తల ప్రకారం రాజ్యాంగాన్ని పునర్ది దించడానికి రాజ్యాంగ పరిషత్తును సమావేశ పర్చినలేదంటూ కొన్ని రాష్ట్రాలు చేసిన తీర్మానాల దృష్ట్యా ఎప్పటిన సూతన పరిస్థితిని పర్యవసించి కమిటి పరిశీలించవచ్చునికూడా తెలుస్తున్నది.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రాజ్యాంగ సవరణల సమగ్ర పరిశీలనకు వారం మొదట సోమవారంనాడు వచ్చే వెంట రెండవ వారంలో రాజ్యసభ సమావేశమవుతుంది.

తరువాత పార్లమెంటు ఆమోదించిన సవరణలను కాపసవలలు ప్రవేశపరించవలసి వుంటుంది. ప్రస్తుత ఏర్పాట్ల ప్రకారం రాజ్యాంగ సవరణలు డిసెంబరు నుంచి అమలులోకి వస్తాయి అప్పటికి రాష్ట్రపతి ఈ సవరణలను ప్రవేశపరిస్తారు.

ఇండియా, పోలెండ్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ అక్టోబర్ 21— ఇండియా, పోలెండ్‌ల మధ్య వాణిజ్యాభివృద్ధి అభివృద్ధి సంబంధాల గురించి వాలుగేళ్ళ ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

ఒప్పందంపై వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ ఛటోపాధ్యాయ పోలెండ్ నౌకా విదేశీ వాణిజ్య మంత్రి డాక్టరు జె జెవ్‌స్కి సంతకాలు చేశారు డాక్టర్ జెవ్‌స్కి మూడు రోజులుగా చర్చలు జరుపుతున్న పోలెండ్ ప్రతినిధివర్గం నాయకుడు

1971 వార్షిక వాణిజ్య ప్రణాళికపై కూడా ఉభయ దేశాలు సంతకాలు చేశాయి.

1980 నాటికి రెండు దేశాల మధ్య వాణిజ్యం 280 కోట్ల రూపాయల నుంచి 260 కోట్లకు పెంచుతారు.

విశ్వనాథ సంస్మరణకు సముచిత చర్యలు

—గుంటూరు సభలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు అక్టోబరు 21 — గుంటూరులో అధ్యాపకవృత్తిని ప్రారంభించి గుంటూరులోనే కన్నుమూసిన కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ దివ్యస్మృతి చిహ్నంగా నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అదనపు ప్రొఫెసర్ పదవి ఏర్పాటుకు విరివిగా విరాళాలు ఇచ్చి, ఆయన పేర "విశాఖ పీఠాన్ని" నెలకొల్పవలసిందిగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ వి. బాలయ్య పట్టణ పౌరులకు విజ్ఞప్తిచేశారు.

స్థానిక ఏకాదండయ్యపంతులు హాలులో నేటి సాయంత్రం జరిగిన శ్రీ విశ్వనాథ వంతాన సభకు అధ్యక్షతవహించిన ప్రొఫెసర్ బాలయ్య పై విధంగా అన్నారు.

శ్రీ విశ్వనాథ తెలుగు అధ్యాపకులుగా పదవీ విరమణ చేసేనాటికి ఏ విశ్వవిద్యాలయం ఆయనకు ఆదార్య పదవిని ఇవ్వలేదని, అనేక అవార్డులు పొందిన అనంతరం మాత్రమే ఆయనకు సన్మానించారని ప్రొఫెసర్ బాలయ్య విచారం వ్యక్తం చేశారు. 'విశాఖ పీఠం' ఏర్పాటుకు తాను కూడా విరాళం ఇవ్వగలనని ఆయన ప్రకటించారు.

డాక్టర్ ప్రసాదరాయ కులపతి శ్రీ విశ్వనాథ సాహితి స్వరూపాన్ని ఆవిష్కరించారు.

ఒక అనుశాసనికమైన ఉపదేశాన్ని శ్రీ విశ్వనాథ తమ రచనల ద్వారా అందచేశారని శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ పేర్కొన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపుగా కలిగిన శ్రీ విశ్వనాథ ఒక జీవిత కాలంలో చదువలేనన్ని పుస్తకాలు రచించిన మహాకవి అని ప్రస్తుతించారు.

కవి అమరేంద్ర విశ్వనాథను యుగపురుషుడుగా అభివర్ణించారు.

సర్వశ్రీ పి. వి ఎన్. దన్. జి ఎన్. మూర్తి డాక్టర్ కె. సదాశివరావు గోగినేని కనకయ్య. ఏలూరుపాటి అనంత రామయ్య కోగంటి సీతారామాచార్యులు. గుడివాడ పుల్లారావు దాసరి పి. ప్రభాకర రావు. కమూరి అనంతలక్ష్మి. టి. శంకరనారాయణ చిత్రకవి రామానుజరావు జె. వి రామశాస్త్రి ప్రభృతులు విశ్వనాథ సాహిత్యాన్నాన్ని ప్రశంసించారు.

కొలత శ్రీ వెలనోలు బసవయ్య స్వాగతం చెప్పారు. అనంతరం శ్రీ డి బాబయ్య సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ వసంతకుమారి వందన సమర్పణకావించారు.

శ్రీ రత్నసభాపతి విదేశ పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 23— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాభివృద్ధి బ్యాంకి అధ్యక్షుడు శ్రీ వి. రత్నసభాపతి ఆగ్నేయ దేశాల పర్యటనకై వచ్చే నెల 16వ తేదీన బయలుదేరి వెళతారు.

టోక్యో బ్యాంకి ఆహ్వానంపై జపాన్ వెళుతున్న శ్రీ రత్నసభాపతి అక్కడి బ్యాంకింగ్ పరిస్థితులు, రైతులకు వారు చేస్తున్న సహాయ కార్యక్రమాలు పరిశీలిస్తారు. వాటిని ఆంధ్రప్రదేశ్‌లో అమలు పరచడానికి ఎంతవరకు వీలవుతుందో పరిశీలిస్తారు. బాంకాక్, తైవాన్ సింగపూర్‌లలో కూడా పర్యటించి డిసెంబరు మొదటి వారంలో తిరిగివస్తారు.

ముడిపెట్రోల్ ధరను ఇరాన్ పెంచేసూచన

దాస్, అక్టోబరు 23—ముడి పెట్రోల్ ధరను కనీసం 15శాతం వరకు పెంచాలని ఇరాను సంకల్పించినట్టు పశ్చిమ జర్మనీలో వెలువడిన ప్రకటనద్వారా ప్రకటించిన ఒక ఇంటర్వ్యూలో షా తెలియజేశారు.

క్రిందటి సారి పెట్రోలు ధరను పెంచిన తర్వాత ఇరాన్ తన కొనుగోలు శక్తిలో 40 శాతాన్ని కోల్పోయిందని షా చెప్పారు.

బంగారం నిల్వలు

(1 వ పేజీ తరువాయి)

పారిశ్రామికాభివృద్ధి విషయంలో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి కృత నిశ్చయంతో కృషిచేస్తున్న ముఖ్యమంత్రి పట్టుదల పరిశీలించగానే కేంద్ర ప్రభుత్వం ఈ బంగారం విక్రయాలకు సమ్మతించింది.

దేవస్థానంవద్ద 15 కోట్ల రిజర్వు నిధులున్నాయి. ఇవిగాక ఏటా వచ్చే ఆదాయం నుంచి రెండు కోట్ల మేరకు రిజర్వు నిధులకు చేర్చాలని ముఖ్యమంత్రి దేవస్థానాన్ని ఆదేశించారు.

కాశ్మీర్ క్యాబినెట్‌లో కాంగ్రెసుకు ప్రాతినిధ్యం

శ్రీనగర్, అక్టోబర్ 21— జమ్మూ-కాశ్మీర్ మంత్రివర్గంలో కాంగ్రెసు పక్షం తొలిసారిగా క్యాబినెట్ స్థాయి వ్రాతినిధ్యం కల్పిస్తూ షేక్ అబ్దుల్లా వచ్చేసోమవారం తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు.

ఈ విస్తరణ పరిణామంగా మంత్రివర్గ సభ్యుల సంఖ్య 10 నుంచి 21 కి పెరుగుతుంది ప్రస్తుతం క్యాబినెట్ మంత్రులు నలుగు మాత్రమే వున్నారు విస్తరణ అనంతరం క్యాబినెట్ హోదా మంత్రుల సంఖ్య 11 కు పెరుగుతుంది.

మంత్రివర్గం విస్తరణ, వివిధ సమస్యల పరిష్కారాలను గురించి నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధీతోను కాంగ్రెసు కేంద్ర నాయకులతోను చర్చలు జరిపి అబ్దుల్లా మొన్ననే ఇక్కడకు తిరిగి వచ్చారు.

కాశ్మీర్ మంత్రివర్గ విస్తరణ జరగడం ఇది రెండవసారి.

మార్కెటింగ్ ఫెడరేషన్‌చే వేరుశనగ కొనుగోలు

—శ్రీ జగపతిరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23—ప్రస్తుత సంవత్సరంలో రెండవసుంచి మూడుకోట్ల రూపాయల విలువగల వేరుశనగపంటను రైతులనుంచి కొనుగోలు చేయడానికి రాష్ట్ర మార్కెటింగ్ సమాఖ్య నిర్ణయించింది

ఆ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. జగపతిరావు నేడొక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు

పంటను మార్కెట్‌లో ప్రవేశించి వేరుశనగ కొనుగోలు చేయడానికి అవసరమైన ఆదేశాలను సమాఖ్యకు చెందిన అన్ని జిల్లా కార్యాలయాలకు జారీచేసి ఎట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు ఆయా ప్రదేశాలలో రైతులకు గిట్టుబాటు ధరలతో వేరుశనగ విత్తనాలను కొనుగోలు చేయవలసిందిగా కూడా ఆదేశాలు పంపినట్టు తెలియజేశారు.

ప్రయివేట్ వ్యాపారస్తులు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలివ్వడంలేదని తమ సమాఖ్య దృష్టికి వచ్చినట్టు శ్రీ జగపతిరావు తమ ప్రకటనలో తెలియజేశారు.

రైతులనుంచి వేరుశనగ కొనుగోలుకు ఆ సమాఖ్య ఈ క్రింది జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది.

విశ

ఒక పరిశ్రమకు ఒకే కార్మిక సంఘం

చిత్తూరు సమావేశంలో కార్మిక మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు అక్టోబరు 23— ప్రతి పరిశ్రమలోనూ కార్మికుల తరపున ఒకే ఒక యూనియను పనిచేయడం మంచిదని ఇక్కడ జరిగిన జిల్లా సమీక్షా సంఘ సమావేశంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లాలో కార్మికులు, యాజమాన్యం సంబంధాలు తృప్తికరంగా వున్నందుకు మంత్రి తమ సంతృప్తిని వెల్లడించారు.

జిల్లాలో 20 మార్గాల పథకాన్ని ఏ మేరకు అమలుచేస్తున్నారనే వివరాన్ని సమీక్షా సంఘ సమావేశం జిల్లా కలెక్టరు శ్రీ రాజారావు సమీక్షించారు.

శాసనసభ్యులు శ్రీ రాజగోపాల నాయుడు, కార్మిక నాయకులు శ్రీయుతులు వి. శివయ్య, నరసింహరాజు, కృష్ణారెడ్డి ప్రభృతులు ఆ సమావేశంలో ప్రసంగించిన అనంతరం కార్మిక మంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

జిల్లాలో కార్మికచట్టం ఎంతవరకు అమలు జరుగుతున్నది, కార్మికులకు ఏ విధంగా మెరుగుపరుగుతున్నదనే విషయంపై తొలుత స్వాగతం చెపుతూ లేబరు కమిషనర్ శ్రీ వాడ్డే వివరించారు.

కార్మికులు, యాజమాన్యం సామరస్యం

మంత్రి శ్రీ టి. అంజయ్య చిత్తూరు సహకార సంచార ఫాక్టరీ కార్మికుల యూనియన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ కార్మికులు, యాజమాన్యం అన్యోన్యతతో కలసిమెలసి పనిచేసి ఉత్పత్తిని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల బోనస్‌కోసం ప్రయత్నం చేయడం కంటే యాజమాన్యం నష్టాలు కార్యక్రమాలను చేపట్టేటు చేయడం మంచిదని అన్నారు.

సమావేశానికి ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ వి. ఎల్. నరసింహులునాయుడు అధ్యక్షత వహించారు.

ఫ్యాక్టరీ మేనేజింగు డైరెక్టరు శ్రీ వీరరాజు, యూనియన్ అధ్యక్షులు శ్రీ రవీంద్ర రెడ్డి కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం మంత్రి ఐ. టి. ఐ నిపందర్శించారు. అక్కడి మంత్రి విలేకరులతో మాటాడుతూ ఐ. టి. ఐ లో శిక్షణ పొందేవారి అడ్మిషన్ సంఖ్యను పెంచగలమని వాగ్దానం చేశారు.

"ఆర్యభట" బొమ్మతో కొత్త రెండు రూపాయల నోట్లు

బొంబాయి అక్టోబరు 21— రిజర్వు బ్యాంకు విడుదలచేయనున్న కొత్త రెండు రూపాయల నోట్లపై "ఆర్యభట" ఉపగ్రహం బొమ్మను ముద్రిస్తారు.

ప్రస్తుతం చలామణిలో వున్న కొత్త అయిదు రూపాయల నోటను ముద్రిస్తున్నట్టుగానే ఇప్పుడు విడుదల కాబోయే రెండురూపాయల నోటును కూడా ఆఫ్‌సెట్ ఎడ్డితలో ముద్రిస్తారు. ఈ నోటు వివిధ వర్ణాలను కలిగివుంటుందని రిజర్వు బ్యాంకు ఇక్కడ విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటన వల్ల తెలుస్తున్నది. ప్రస్తుతం ఉపయోగించే కాగితంకన్నా కొత్త రెండురూపాయల నోట్లకువుపయోగించే కాగితం దళసరిగా వుంటుంది

కృష్ణా జిల్లా కలెక్టరుగా పదవీ విరమణచేసిన శ్రీ సంతానంకు విజయవాడలో జరిగిన వీడ్కోలు సభలో వి.వి.ఐ. బ్యాంకి అధ్యక్షులు శ్రీ దసమోలు వెంకయ్య మెమెంటోను బహూకరిస్తున్న దృశ్యం

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ సదుపాయాలకు అదనంగా తొమ్మిది కోట్లు

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 23— జిల్లా కేంద్ర పట్టణాలన్నింటిలోను స్టేడియంలు నిర్మింపగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

ఆయన మొన్న రాత్రి ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్స్‌లో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపనచేస్తూ విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలన్నది ప్రభుత్వ సంకల్పమని ఆయన అన్నారు

స్టేడియమ్స్ నిర్మాణానికి నిధుల గురించి ప్రస్తావిస్తూ తూర్పు గోదావరి జిల్లావంటి జిల్లాలో నిధులు సేకరించడం కష్టంకాదని ప్రజలు ఉదారంగా విరాళా లివ్వగలరని ఆయన చెప్పారు.

ఇక్కడి నెలకొల్పనున్న ఎరువుల ఫ్యాక్టరీకి మంచినీరు, విద్యుచ్ఛక్తివంటి సౌకర్యాలు కల్పించడానికి ఇదివరకు కేటాయించిన నిధులుగాక అదనంగా వాటా దనంగా తొమ్మిది కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

కాకినాడ రేవు అభివృద్ధిగురించి ప్రస్తావిస్తూ విశాఖపట్నం తర్వాత కాకినాడ రేవు అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధచూపుతున్నాయని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

ఇక్కడ మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అపారమైన అవకాశాలు కలవని అందువల్లనే ఇక్కడే మత్స్య పారిశ్రామికాభివృద్ధి సంస్థను నెలకొల్పడం జరిగిందని ఆయన వివరించారు.

జాలరులకు ఉద్యోగాలు

భవిష్యత్తులో మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థలో ఉద్యోగాలను జాలరులకు ఇవ్వగలమని శ్రీ వెంగళరావు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి ప్రభుత్వం పెక్కు సంస్థలను ఏర్పాటు చేసినట్లుముఖ్యమంత్రి వెల్లడించారు

శ్రీ జి. ఎస్. థిల్లాన్ ప్రసంగం

కేంద్ర నౌకా వాణిజ్యం రవాణా శాఖ మంత్రి డాక్టర్ జి. ఎస్. థిల్లాన్ ప్రసంగిస్తూ తూర్పు గోదావరి జిల్లాలో కళా వెంకట్రావు మొదలికంటి తరువులరావు ముద్దపూడి పట్టాభిరాజు వంటి స్వాతంత్ర్య యోధులు జన్మించారని వారందరితో తనకు పరిచయం కలిగిందని అన్నారు. కాకినాడ రేవు అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవగలనని ఆయన హామీ ఇచ్చారు.

రాజ్యాంగ సవరణలు

రాజ్యాంగసవరణలగురించి శ్రీ థిల్లాన్ ప్రసంగిస్తూ ఈ సమస్యను ప్రజలు ఉద్రేకానికి లోనుకాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆయన కోరారు

1034 మందికి నివేశన స్థలాల పంపిణీ

14 గ్రామాలకు చెందిన 1034 మంది ముఖ్యమంత్రి నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.

వారి పట్టాలు సెకిలింపాలు ట్రాలర్స్ కొనగోలుచేసుకొనడానికి బ్యాంకులు రుణం కొనడానికి పెక్కు సహకార వాణిజ్య బ్యాంకులు ఇప్పుడు 33 లక్షల 16 వేల 400 రూపాయల ఋణ ఎత్తాలను 193 మందికి ముఖ్యమంత్రి అందజేశారు వీటికి మార్జినలీ డబ్బును సబ్సిడీలో పెట్టకపోయిన తరువాత సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించారు

నాగపూర్ రాజమండ్రి రోడ్డు నిర్మాణానికి విజ్ఞప్తి

ఇప్పుడున్న జి-జి ప్రాంతం మీదుగా నాగపూర్-రాజమండ్రి రోడ్డును మంజూరు చేయాలని, ఇది గిరిజనులకు ఎంతో ప్రయోజనకరమేగాక అటవీ సంపద రవాణాకు కూడా తోడ్పడగలదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ దసమోలు వెంకట్రావు కేంద్ర మంత్రి శ్రీ థిల్లాన్‌కు విజ్ఞప్తిచేశారు

వారి పరిశీలన చేసుకు వెంట వ్యాపారాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రామచంద్రరావు కోరారు

ట్రాలర్ కొనుగోలుకు కోటి రూపాయల మేరకు ఋణాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు

గ్రామీణ ప్రాంతాలలో ఆటస్థలాలకి కొంత భూమిని కేటాయించాలని జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎస్. బి. వి. బి. కె. సత్యనారాయణరావు కోరారు

శ్రీ థిల్లాన్‌ను వారి మోటు నివాసం శ్రీ ఎం. రామచంద్రరావు సత్కరించారు

సభా ప్రాంగణంలో పోలీసు సూపరింటెండెంటు, తూర్పుగోదావరిజిల్లా క్రీడా మండలి కార్యదర్శి శ్రీ వి. వెంకటరమణారెడ్డి స్వాగతం చెబుతూ ఈ స్టేడియంను 14.18 ఎకరాల స్థలంలో మొదటి దశలో మూడు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్నట్లు చెప్పారు

ఎంపీలు శ్రీయుతులు వి. వి. కె. రావు కడుపూడి ప్రభాకరరావు దారం వెంకటరావు డాక్టర్ డి. వి. రామారావు శ్రీమతి పి. సావిత్రీదేవి ఎమ్మెల్యేలు ప్రసంగించారు

"విముక్తి" సంఘానికి ప్రారంభోత్సవం

కార్మికులు సహాయానికి ఏర్పడిన "విముక్తి" సొసైటికి పేర్రాజు పేటలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

కుష్ఠురోగులకు సేవచేస్తున్న జిల్లా కలెక్టర్ యు. రంగరాయ మెడికల్ కాలేజీ డాక్టర్లను, అధ్యాపకులను ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ ఇకం మెడికల్ కాలేజీలూడా దీన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ పవిత్రమైన సేవచేస్తున్న సంఘాలకు ప్రభుత్వం పూర్తి తోడ్పాటు లభించగలదని ఆయన హామీ ఇచ్చారు.

కార్యదర్శి శ్రీ కె. జాకోబ్ మాట్లాడుతూ ఈ కాలనీలో 180 మంది కుష్ఠురోగులు కలరని అన్నారు. వృద్ధాప్య పెన్షనర్లు ఇచ్చినందుకు ఆయనకు పాత రూపాయలు గ్రాంటుగా ఇచ్చినందుకు కలెక్టరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బోడే అప్పారావు కుష్ఠురోగుల చికిత్సా కేంద్రానికి రెండు వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. సభ ప్రారంభంలో డాక్టర్ టి. శ్రీనివాసన్ స్వాగతం చెప్పారు శ్రీ కె. ప్రభాకరరావు ఎందరసమర్పణ చేశారు

శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ

కేంద్ర మంత్రి శ్రీ థిల్లాన్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావులు నిన్న శ్రీ రామదాస్ మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ నందర్శించారు. వారికి ఆ కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు పారిశ్రామిక ప్రవీణ శ్రీ వక్కా సూర్యనారాయణమూర్తి డైరెక్టర్ శ్రీ ఎ. వి. ఆర్. చౌదరి స్వాగతం చెప్పారు.

ఆ ఫ్యాక్టరీ సాంకేతిక వివరాలను చీఫ్ ఇంజనీరు శ్రీ టి. పి. భూమయ్య వివరించారు. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు దసమోలు వెంకటరావు చేగిరోలు హనుమయ్య దామోదరం మునుస్వామి, బత్తిన సుబ్బారావులు కూడా ఆ ఫ్యాక్టరీ సందర్శించారు

కాకినాడలో శ్రీ థిల్లాన్‌కు ఘనస్వాగతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబరు 23— కేంద్ర నౌకా వాణిజ్య శాఖ మంత్రి శ్రీ జి. ఎస్. థిల్లాన్ మొన్న ఇక్కడికి వచ్చినపుడు కాకినాడ పట్టణ ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు శ్రీ థిల్లాన్ మొదటిసారిగా నేడు కాకినాడ సందర్శించారు ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంత్రులు శ్రీయుతులు హనుమయ్య బత్తిన సుబ్బారావు దసమోలు వెంకటరావు డి. మునుస్వామి ప్రభృతులు కూడా ఇక్కడికి వచ్చారు

శ్రీ ఎం. ఎస్. సంజీవరావు జిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రామచంద్రరావు, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. వి. బి. కె. సత్యనారాయణరావు శ్రీ తోట రామస్వామి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అనేకమంది లెజిస్లేటివ్ స్టాండింగ్ రోడ్లు భవనాల శాఖ ట్రావెలర్స్ బంగళాలో శ్రీ థిల్లాన్, శ్రీ వెంగళరావు ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చొల్లా సత్యనారాయణమూర్తి లెజిస్లేటరు అనేకమంది ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద వారికి స్వాగతం చెప్పారు.

పిఠాపురం అభివృద్ధి పనులు మంజూరు చేయవలసిందిగా అధ్యక్షులు శ్రీ సత్యనారాయణమూర్తి ఒక వినతిపత్రం సమర్పించారు.

ఎదవల నిర్మాణ కేంద్రం వద్ద రాష్ట్ర మత్స్య పరిశ్రమల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఒక వినతిపత్రాన్ని సమర్పిస్తూ, సంస్థ చేపడుతున్న అనేక పథకాల క్రమ అమలుకు కోటి రూపాయల మేరకు ఆర్థిక సహాయం కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

"నెల్లూరు జిల్లాలో గండ్లుపడిన చెరువుల మరమ్మత్తుకు 27 లక్షలు అవసరం"

—మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 23—నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట గూడూరు తాలూకాలలో 47 పబ్లిక్ వర్క్సుశాఖ చెరువులకు, 60 మైనర్ ఇరిగేషన్ చెరువులకు గండ్లు పడినాయి. పంటలను రక్షించడానికిగాను వెంటనే వాటిని మరమ్మత్తు చేయాలని అందుకు 27 లక్షల రూపాయలు అవసరమని రాష్ట్ర మైనర్ ఇరిగేషను శాఖమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి చెప్పారు. నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట, గూడూరు తాలూకాలలో పడినకు గురయిన ప్రాంతాలలో పర్యటించిన అనంతరం నిన్న నెల్లూరులో మాట్లాడుతూ, గండు పడిన చెరువులకు వెంటనే "రింగ్-బండ్"ను ఏర్పాటు చేయవలసిందని పి.డబ్ల్యు.డి. ఇంజనీర్లను ఆయన కోరారు. వర్షాకాలం తరువాత శాశ్వత మరమ్మత్తులు చేపట్టగలరనికూడా ఆయన చెప్పారు. ఒకకోటి రూపాయల మేరకు నష్టం సంభవించి వుంటుందని అంచనా.

బురద మేటవేసిన వేయి ఎకరాల మాగాణి భూమిలో, కాళంగి వరదవలన గొల్లపాలెం గ్రామాలకు వెళ్లగల వాగు గ్రామాలలోని 800 ఎకరాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సూళ్ళూరుపేట ఎడ్డణంలో ధ్వంసమయిన 1,600 ఇళ్ళతో సహా మొత్తం 6 000 ఇళ్ళు ధ్వంసమయ్యాయి. వరద బాధితులకు జిల్లా అధికారులు నిధులను సంపాదించి పంపిణీ చేస్తున్నారు

అయిదువేలమంది వరద బాధితులకు ఆహారం సరఫరా చేస్తున్న సూళ్ళూరుపేటలోని యంగ్‌మెన్స్ రిక్రియేషన్ క్లబ్ లయన్స్ క్లబ్, వర్తకుల సంఘం వంటి స్వచ్ఛంద సంస్థలను మంత్రి శ్రీ వెంకటరెడ్డి అభినందించారు ఆయన్ను చెరువుకు గండిపడి 100 ఎకరాలలోని పంట దెబ్బతిన్న మనగలపాడునుకూడా మంత్రి సందర్శించారు. ప్రోత్సాహంగా కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలను ఆయన తప్పకుండా చేశారు చిత్తూరు జిల్లాలోని పంతపేలూపలో పర్యటించిన అనంతరం కాళహస్తి తాలూకాలో 46 చెరువులకు గండ్లు పడాయని వాటి మరమత్తులకు సుమారు అరులక్షల రూపాయలు అవసరమని మంత్రి అన్నారు

యాకసిరి గొల్లపాలెంలోగు తెదిలూపు కోట, పోటూరు చెరువులను సందర్శించి, నష్టపోయిన కుటుంబాలను ఆయన తెలుసుకున్నారు

రవాణా సౌకర్యాలు పునరుద్ధరించబడినవి. పోయినకోడ కొత్తపాలెం ఇతర గ్రామాలను తలారాలు వర్షములో నీటిలో మునిగిపోయిన పల్లపు ప్రాంతాలను మంత్రి శ్రీ వెంకటరెడ్డి సందర్శించారు. ఖర్చుపోయిన అన్ని గ్రామాలలో వరద బాధితులను మంత్రి పరామర్శించారు.

వరద బాధితులకు 50 వేలు మంజూరు

హైదరాబాద్ అక్టోబరు 23—నెల్లూరు జిల్లాలో వరద బాధితులకు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి 50 వేల రూపాయలను ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడ విడుదల చేసినట్లు నేడు విడుదల చేసిన ఒక అధికార ప్రకటన వెల్లడియైంది

తొలుత నెల్లూరుజిల్లాలోని వరద పరిస్థితిపై శాసనసభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసులు రెడ్డి ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు

శ్రీ శ్రీనివాసులు రెడ్డి ప్రకటన

కోట అక్టోబరు 23— గూడూరు-యేరూరు రోడ్డులో జిల్లా పరిషత్తు ఇటీవల నిర్మించిన రోడ్డు దాకగుండా నీరు పోయేందుకు వల్ల "వరద"అనే ప్రదేశంలో మొలలోతు నీరు నిలిచి చింతపాలం, ఇల్లపోలు, ఎల్లిమాల తదితర గ్రామాలకు చెందిన అయిదువేల ఎకరాలభూమి నీట మునిగిపోయిందని. ఈ నీరు త్వరగా వెళ్ళునట్లు పరిష్కారం దెబ్బతినగలదని శాసనసభ్యుడు నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యాకసిరి చెరువుకు అయిదు పెద్దగండ్లు పడ్డాయని యేరూరు చెరువు ఎల్లిపోలు లోని కాలువ చెరువు తెగిపోయాయని, వీటికి వెంటనే "రింగ్‌బండ్స్" నిర్మించడం అవసరమని కూడా ఆయన సూచించారు

17వ తేదీన వర్షములోని వరదనీరు తమ పొలములకు రాకుండా నివారించడానికి కొంత మంది తూడిలి చెరువు కాల్వ హెడ్ స్లూయిస్ పగులగొట్టారని వాటిని వెంటనే పునర్నిర్మించవలసిన అవసరం కలదని కూడా శ్రీ శ్రీనివాసులురెడ్డి కోరారు

ఇరిగేషన్ వనరుల నష్టంపై ముఖ్యమంత్రికి నివేదిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి అక్టోబర్ 23. నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ఇరిగేషన్ వనరులకు జరిగిన అపారనష్టానికి సంబంధించిన ఒక వివేదికను తాను ముఖ్యమంత్రికి సమర్పించగలనని ఈ నివేదికపై ముఖ్యమంత్రితో చర్చించి పరిస్థితులను మెరుగైన పూర్వస్థితికి తీసుకరావడానికి తగినన్ని నిధులను సంపాదించగలనని రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అన్నారు నెల్లూరు జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలు చిత్తూరు జిల్లా

బూర్గుంపాడు తాలూకాలో దుర్భిక్ష పరిస్థితి

డి. సి. సి. కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, అక్టోబరు 23— బూర్గంపాడు తాలూకాలో అనావృష్టివల్ల పంటలు ఎండిపోతున్నవని వరి జొన్న ప్రధాన పంటలు బాగా దెబ్బతినడమే కాకుండా జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ జక్కా సీతారామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు మిరప సంబ అసలు లేనే లేదని కూడా ఆయన చెప్పారు. ఈ తాలూకాలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలో ప్రజలకు తగు సహాయం అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

కొత్తగూడెం యువజన కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

ఖమ్మం జిల్లాలో వరి పైరు దాదాపు 50 శాతం దెబ్బతిన్నవని. జిల్లాలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం యువజన యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పానికొమ్ము కాశిరెడ్డి విజ్ఞప్తి చేశారు

నిజామాబాద్‌లో 'చలిచీమలు' నాటకం ప్రదర్శన

నిజామాబాద్, అక్టోబర్ 23. "ఆంధ్రజ్యోతి" పత్రికవారు ఏర్పాటు నిర్వహించిన "సంగీతిక" నాటక రచనల పోటీలో బహుమతి పొందిన "చలిచీమలు" నాటకాన్ని స్థానిక బాబూ కిల్పులీ ఆసోసియేషన్ వారు ఇటీవల ప్రభుత్వం జూనియర్ కాలేజీ ఆవరణలో రసవత్తరంగా ప్రదర్శించారు

ఈ నాటకాన్ని శ్రీ వి. వి. రమణ రచించారు దీనికి శ్రీ టి. హరివాతశాబు దర్శకత్వం వహించారు

శ్రీయుతులు జి. తిరుమలరెడ్డి పిండిరి. ఎస్. రామమోహనరావు బాబూ జి. కె. ఎస్. భోమయాజులు శేఖర్ నరసింహారెడ్డి గంగాధర్ కుమార్ రేణుకా చక్రవర్తి వాణీప్రధాన చేశారు

రచయిత శ్రీ వి. వి. రమణను సర్వశ్రీ ఇమ్మడి ప్రభాకర్, డి. వి. సుబ్బారావు ఎం. గంగయ్యగుప్తను ఆసోసియేషన్ సభ్యులు సన్మానించారు

సభా పతులు నాటకరంగం బాధ్యతను విపులంగా, రచయిత శ్రీ రమణ నాటక రచనా నాటకాన్ని తీర్చిదిద్దిన ప్రకారం ప్రజల్లో నాటకాన్ని ప్రదర్శించారు.

భారత్ హెవీ ప్లేట్ & వెస్సల్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్యము క్రింద)

విశాఖపట్టణం — 530 012

1977 జనవరి 1 నుంచి ఇండస్ట్రియల్ క్యాంటీన్ నడుపుటకు టెండరు

1-1-1977 నుంచి భారత్ హెవీ ప్లేట్ అండ్ వెస్సల్స్ లిమిటెడ్ కొరకు అధునాతనమైన ఇండస్ట్రియల్ కాంటీను నడుపుటకు, 4 లక్షల రూపాయల డిపాజిట్‌తో ఇండస్ట్రియల్ కాంటీను నడుపుటకు 2 సంవత్సరాల అనుభవము/వగిరాలలో రెస్టారెంట్లు నడుపులలో 5 సంవత్సరాల అనుభవము కలిగిన వ్యక్తుల నుండి టెండర్లు కోరబడుచున్నవి ఈ నవికిగాను టెండరు మరియు ఇతర పారములు కొరకు- పైన తెల్పిన అనుభవముగల వ్యక్తులు మాత్రమే స్వంత చిరునామా తగిలి స్టాంపులు అంటించిన (రు. 1-00 పై.) కవరు నందు గాని లేదా వ్యయంగాగాని దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి 3-11-76 తేది వరకు కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా పొందవచ్చును పైన పేర్కొన్న టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ 15-11-76 మధ్యాహ్నం 2-30 టెండర్లు తెరిచి అదేరోజు మధ్యాహ్నం 3-30 లకు అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించకుండా అధికారము దిగువ సంతకముదారు రిజర్వు చేసుకొనివున్నారు.

టి. పి. సాల్మన్ రాజు,
చీఫ్ అప్ అడ్మినిస్ట్రేషన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మేజరు ప్రాజెక్టు డిపార్టుమెంట్

ఆఫీసు ఆఫ్ ది ఎగిక్యూటివ్ ఇంజనీర్, ఎన్.ఎస్. కెనాల్స్ డివిజన్ : జగ్గయ్యపేట.

టెండరు నోటీసు నెం. 13/76-77

దిగువ తెలియపర్చబడిన పనుల కాలము పొడిగించిన టెండరు పిలుపులకు సంబంధించి ఒక వివేదికను తాను ముఖ్యమంత్రికి సమర్పించగలనని ఈ నివేదికపై ముఖ్యమంత్రితో చర్చించి పరిస్థితులను మెరుగైన పూర్వస్థితికి తీసుకరావడానికి తగినన్ని నిధులను సంపాదించగలనని రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి అన్నారు నెల్లూరు జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలు చిత్తూరు జిల్లా

దిగువ తెలియపర్చబడిన పనుల కాలము పొడిగించిన టెండరు పిలుపులకు సంబంధించిన టెండరు నోటీసు నెం. 4-06 ల వరకు తీసుకోబడి తరిగి అదేరోజు సా॥ గం 4-30 లకు అప్పటికి హాజరు అయిన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

క్ర సం	పనియొక్క పేరు	టెండరు నెం.	టెండరు ఫారం ఖరీదు	కాంట్రాక్టు పనిపై ఇవ్వబడిన డిపాజిట్	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారం అమ్మే తేదీ
1	2	3	4	5	6	
1.	బ్రాంచ్ నెం 19లో 19వ మేజరు కి.మీ 30 066 నుండి కి.మీ 30.77 వరకు (మై 18 5 330 నుండి మై 19 0 650 వరకు) ఎర్త్‌వర్క్సు ఎక్స్‌కావేషన్ మరియు మై 18-7-010, 18-7-110ల వద్ద 3 Nos ఒ.టి. స్లూయిజ్‌లు నిర్మించుట.	రు.	రు.పై			
2.	బ్రాంచ్ నెం 19లో 19వ మేజరు యొక్క కి.మీ. 26 22 (మై. 16-2-230) కి. మీ. 26.26 (మై. 16-2-370) కి.మీ. 26 50 (మై. 16-3-460) వద్ద 4 Nos డి.పి. స్లూయిజ్‌లు నిర్మించుట.	475/-	12.50	L.S.	6 నెలలు	
3.	19వ బ్రాంచ్‌లో 19వ మేజరు యొక్క కి.మీ. 26.60 (మై. 16-4-150) కి.మీ 26 60 (మై 16-4-150) కి.మీ. 27-10 (మై. 16-6-460) వద్ద ఒ.టి. స్లూయిజ్ నిర్మించుట.	80/-	7-60	K 2	4 నెలలు	
4.	19 వ బ్రాంచ్‌లో 19 వ మేజరు యొక్క కి. మీ. 28 67 (మై. 17 6 350) కి. మీ. 29 05 (మై. 18.0 280) కి. మీ. 29 328 (మై 18 1 520) కి.మీ. 29 794 (మై 18 4. 070) కి.మీ. 29.794 (మై. 18-4-070) వద్ద స్లూయిజ్‌లు నిర్మించుట.	80/-	7-60	K 2	4 నెలలు	
5.	బ్రాంచ్ నెం 19 లో 19 వ మేజరు యొక్క Ch 264 80. 268 80 288 60. 307.00. 311.00 ల వద్ద ఒ.టి. స్లూయిజ్‌లు నిర్మించుట.	175/-	7-60	K 2	4 నెలలు	
6	19 వ బ్రాంచ్‌లో 19 వ మేజరు యొక్క Ch 341-00 348.26 354 80 360.80 382.80ల వద్ద ఒ. టి. స్లూయిజ్‌లు నిర్మించుట.	140/-	7-60	K 2	4 నెలలు	
7.	బ్రాంచ్ నెం 16 లో మల్కాపురం మేజరు యొక్క ఎర్త్‌వర్క్సు ఎక్స్‌కావేషన్ మరియు 10 Nos డ్రాపులు మరియు 1 No పైపు కల్వర్టు మరియు 9 Nos యొక్క పైపు స్లూయిజ్ మరియు 1 No పైప్ డామ్ నిర్మించుట	80/-	7-60	K 2	4 నెలలు	
		725/-	34-00	L.S.	6 నెలలు	

పైన తెలియపర్చబడిన ఎర్త్‌వర్కుమని డిపాజిట్స్ అవసరంగా L.S కాంట్రాక్టులకు ఎన్నికైన టెండరుదార్లు ఎస్ ఎస్. డి. గా ఎర్త్‌వర్కుమని డిపాజిట్‌లో 2/3 వంతుకు సమానమైన సొమ్ము అగ్రిమెంటు జరిగు సమయములో డిమాండ్ డ్రాఫ్టు రూపములో చెల్లించాలి

టెండరు షెడ్యూళ్ళు నష్టయి కొనుకు దరఖాస్తులు 5-11-76 తేదీ వరకు తీసుకోబడును. ఆ తేదీ తర్వాత వేరు దరఖాస్తులు సాధారణంగా అంగీకరించబడవు.

టెండరు షెడ్యూలు 10-11-76 మరియు 11-11-76 తేదీలలో నష్టయిచేయబడును. పైన తెలియపర్చబడిన టెండరు షెడ్యూళ్ళు ఖరీదు (వాపసు ఇవ్వబడనిది) సీ అండ్ అకౌంట్స్ ఆఫీసరు ఎస్. ఎస్. ప్రాజెక్టు, జగ్గయ్యపేట వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా బ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించి బ్యాంకు డ్రాఫ్టు దరఖాస్తులకు జతపర్చాలి ప్రత్యేముగా కోరనిచో టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందగోరువారు రు. 5/-లు అదనంగా చెల్లించాలి పోస్టుద్వారా పంపబడు పోయినవీ ఆలస్యంగా చేరినవీ దిగువ సంతకందారు బాధ్యత వహించరు.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుట అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్. ఎస్. ఎస్ ఏ. డివిజను, జగ్గయ్యపేట వారు కలిగియున్నారు.

(సి. నాగన్న)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎన్. ఎస్. ఎ. డివిజను, జగ్గయ్యపేట.

DB/HD1/D2/W 117-13M/14-10-76.

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

1. గ్రామ మునసబు ఎరిజి దర్పణము 1. 2 భాగముల

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

ప్రాంతీయ పరిశోధనాగార భవనాలు

పారిశ్రామిక పురోగతికి ప్రోదిచేస్తున్న సంస్థ

హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధనాగారం కృషి

పరిశ్రమం వెనుక ఎంతో పరిశోధన వున్నది అని అందరికీ తెలియకపోయినా, నిరంతరం వున్నదీలేదు. సరియగు సమయాన్నలో పరిశోధనయింది లేదని పరిశీలించే పరిశోధన నిరంతరం జరుగుతున్నది దేశవ్యాప్తంగా ప్రత్యేకించి పారిశ్రామిక రంగంలో జరుగుతున్న ఈ పరిశోధన హైదరాబాద్‌లో కూడా భారీ యెత్తున సాగిపోతున్నది ఆ విశేషాలు తెలుసుకుందాము

స్వాతంత్ర్యానికి ముందే వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధన ప్రారంభమైంది. 1944 లో కేంద్ర సర్కారువారు హైదరాబాద్‌లో పరిశోధనాలయాన్ని స్థాపించడానికి ప్రయత్నాలు జరిగాయి కాని నాటి హైదరాబాద్ సంస్థానంలో అల్లకల్లోలం వల్ల 1948 లో గాని ఇది ముందడుగు వేయలేదు ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనాలలో తాత్కాలికంగా డాక్టర్ హుసేన్ జహీర్ డైరెక్టరీగా ఇది పని చేయసాగింది. తాయి. 1949లో ప్రారంభించిన 1954 నాటికి సొంత భవనాలు పూర్తి చేశారు నేటి భవనాలకు 1956లో తరలించి అక్కడ పని ప్రారంభించారు హైదరాబాద్-వరంగల్లు రోడ్లలో వున్న ఈ పరిశోధనాలయాలు హైదరాబాద్‌కు ప్రత్యేకమైనవి.

ఇక్కడ ఏ ఒక్క ప్రత్యేక శాఖకో పరిశోధన పరిమితం కాలేదు ముడిసరుకును సరిగా వినియోగించే పద్ధతులు వ్యయపాయ సంపదను సద్వినియోగపరచే విధానాలు పరిశ్రమలకు పెంపొందడానికి కొత్త పరిశ్రమలకు తోడ్పడడానికి ఎత్తాలు నమూనాలు, పథకాలను పరిశీలించి వాటి ఉపయోగం చేసే పద్ధతుల మొదలైనవన్నీ ఈ పరిశోధనాలయంలో నిర్వహిస్తూ ఒక పెద్ద పరిశ్రమలకు తోడ్పడుతూనే ఇంకోవైపు పారిశ్రామిక పరిశోధనలూ సాగిస్తున్నారు. వైజ్ఞానిక రంగంలో సలహాలను అందిస్తున్నారు. సాంకేతిక సమాచారం యిస్తున్నారు.

మొత్తం 800 మంది శాస్త్రజ్ఞులు ఇంజనీరు, పరిశోధకులు పద్ధ సంఖ్య ఇది ఇప్పటికన్నదే ఈ పరిశోధనాలయం వారు పెంపొందించిన 80 పథకాలు పారిశ్రామిక రంగంలో నిరంతర పరిశ్రమలు ప్రవేశపెట్టి ప్రయోజనం పొందాయి. 40 రంగాలలో ఉత్పత్తికి తోడ్పడినందుకు దీని ప్రయోజనం పూహించవచ్చు ఈ పరిశోధనాలయ పరిశోధనల ఫలితంగా రసాయనిక పదార్థాలు దేశవ్యాప్తంగా ఏమేమ్మో రూపాయల విలువైనవి తయారవుతున్నవి.

ఈ లేబొరేటరీ రూపొందించిన ప్రస్తుతం దేశంలో కార్యక్రమాలు కొన్నింటిని పేర్కొనవచ్చు. గనులు. వ్యవసాయ సంబంధమైన పనులు ఉత్పత్తిలో అభివృద్ధి కొరకు పరిశోధనలకు తోడ్పాటు పరిశోధనా పథకాలు సమస్యలు కారణ. సాంకేతిక సమాచారం పరిశ్రమల మధ్య సమన్వయం ఇంజనీరింగు సాంకేతిక సేవలు

సిలికాన్ కార్బైడ్ పరిశీలిస్తున్న శాస్త్రజ్ఞులు
డాక్టర్ శాస్త్రి, డాక్టర్ గోపిరెడ్డి

వివిధ పరిశ్రమలు వైవిధ్యాన్ని పెంచుకోవడానికి కొత్త విషయాలు తెలుసుకోవడానికి, తయారైన వస్తువులను పరీక్షించి నాణ్యత నిర్ధారించడానికి వీరు తోడ్పడుతున్నారు

పారిశ్రామిక, రసాయనిక ఉత్పత్తులు

వివిధ పరిశ్రమలలో వినియోగించే రసాయనిక మిశ్రమాలు, కృత్రిమ సమ్మేళనాలను వీరు పెంపొందించారు. పెట్రోలిక్ కెమికల్స్ ఆల్కహాలు పెట్రోలియం సల్ఫోనేట్ పెట్రోలియం యీస్ట్ వివిధ రకాల యూరియా ఇన్సులిన్ అద్దకాలను పెంపొందించడం సువాసన పదార్థాలను పునరుద్ధరించడం వీరు చేస్తుంటారు వీటిని వాణిజ్య పరిశ్రమలు వినియోగించుకుంటున్నవి.

వీరు తయారుచేసిన "మెథక్సలోన్" అనే పెంపొందించిన ప్రత్యేకమైన పదార్థం పేర్కొనదగింది ఇంకా "ఇయాటెరిన్" "హోలోడయాటెనాల్ డి" వంటి మందులు నిత్యం పెంపొందిస్తారు.

విషపురుగుల సంహారకోసం పదార్థాలు కూడా ఈ పరిశోధనాలయంవారు తయారుచేశారు పరిశోధనలు డి.డి.టి. కి బదులుగా మెథాక్సిక్లోర్, డిడిటి మొదలైనవి పేర్కొనవచ్చు ఇంకా అనేక క్రిమిసంహారక పదార్థాలు కృషిచేస్తున్నారు. డి.పి.టి.డి ప్రోటోపాసి మొదలైనవి అందులో కొన్ని. పెట్రోలియం నైట్రో హైడ్రోజనిగా మార్చే పరిశీలనలో విశేషం సాధించారు. ఇవి పెట్రోలాన్ ఉత్పత్తి అవసరమయ్యే పదార్థం. పట్రోలియమ్ పరిశ్రమ నుంచి "ఎపికోల్ హైడ్రిన్" పేరుగల పదార్థం తయారుచేస్తున్నారు. ఇది పరిశ్రమలకు చాలా ప్రయోజనకరం.

రసాయనిక పరిశ్రమలకు తోడ్పడే విధంగా గాస్-లైనది విధాన పద్ధతిని వీరు పెంపొందించారు.

గృహాలకు అవసరమైన గాస్ చౌకగా సులభంగా అందించే పరిశోధనలు కూడా ఈ పరిశోధనాగారం చేపట్టింది. రోజుకు 900 టన్నుల ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని కోటి రూపాయలఖర్చుతో ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పుతున్నారు. ఇది ఇళ్లకు పారిశ్రమలకు సరఫరా అవుతుంది.

నూనె గింజలద్వారా వివిధ పరిశోధనలు చేశారు పోషకాహారం విధానాలను తెలుసుకున్నారు అముదపు గింజలనుంచి హైడ్రోనరేటెడ్ నూనె అనేవరకని కనిపెట్టారు

వివిధ కాగితాలు కూడా ఈ పరిశోధనాలయంలో నిర్మాణం చేస్తున్నారు డ్రాయింగు డాక్యుమెంటు పిలిరికు పనికొచ్చే కాగితాలను ఎక్కువగా వీరే తయారుచేస్తున్నారు. బయట కావాలంటే అడుగుతారు.

పరిశోధనాలయాలకు అనుబంధంగా అన్ని విధాలైన యంత్రాలు అమర్చారు 1620-సమానా 4 కంప్యూటరు ఉన్నది. వైజ్ఞానిక రంగంలో అధునాతన గ్రంథాలు, పత్రికలు గల గ్రంథాలయం వున్నది

నిర్మాణ పనులు ఈ వారం లోపల 100 యిళ్ళు నిర్మించి మరొక 220 ఎకరాల ప్రాంగణంలో పరిశోధనాలయాన్ని నిర్మించే అవకాశం వున్నది. వారి పరిశ్రమ ఇక్కడికి ఒక పి మా ప్రదర్శన జరుగుతుంది

ఈ పరిశోధనాలయంలోని యంత్రాలలో ప్రత్యేకించి పేర్కొనవలసినవి: స్పెక్ట్రోస్కోపులు. గాస్ లిక్విడ్ క్రోమాటోగ్రాఫులు. ఎక్స్ రేక్రిస్టలోగ్రఫీ. ఎలక్ట్రోనిక్ పరికరాలు పెంజలు పెట్రోలియం పరికరాలు రేడియో యాక్టివిటీ అన్ని పరికరాలు, ఎనిరెటరీ పరికరాలు ఇవి కాక, హైడ్రోజనేషను డిస్టిలేషను. ఫిల్ట్రేషను. సెంట్రిఫ్యూగేషను ఎవాపోరేషను ప్రక్రియ తేషను ఎక్స్‌ట్రాక్షను సెక్షరిడిక్షను కాలమను పరికరాలని, వున్నవి

పరిశోధన ప్రాధాన్యతగురించిన వాక్కు ఇది ఎన్నో ఆలయం. యాత్రా కేంద్రం రానురాను వీటి ప్రయోజనం ఇనుమడిస్తున్నది.

'ఆంధ్రజ్యోతి'ప్రత్యేకప్రతినిధి,
హైదరాబాద్.



వైకింగ్ – 1 తీసిన అంగారక ఉపరితలం ఫొటో

కొన్నాళ్లకు భూగోళం కూడా కుజగ్రహంలాగే మారుతుందా?

వైకింగ్-1 వ్యోమనౌక కాలిఫోర్నియా (బంగారు పైభాగంలో) దిగింది. ఆ ప్రాంతానికి శాస్త్రజ్ఞులు ముద్దుగా పెట్టుకున్న పేరు అక్కడి అంగారకం దొరుకుతుందని కాదు దాని అంగారకంకంటే విలువైన సమాచారం కోసం పరిశోధన జరిగింది.

ఇలాంటి విశిష్టమైన శాస్త్ర పరిశోధనలు ఒకనాటికి కోటాది మానవులను ఎలా రక్షించగలవు? పరిశోధన పరిశ్రమం ప్రాణానికు ఎలా తోడ్పడగలవు? అనే విషయం సామాన్యునికు దోపిడికి భావిస్తు ఇలాంటి పథకాలకు వెచ్చించే కోటానుకోట్ల డాలర్లతో గృహాలు వాహనాలు ఆస్పత్రులు రోడ్లు వస్త్రాలు నిత్య సామాన్యులను ఎలా ఎత్తాలనుకుంటే సామాన్యుడు ప్రశ్నించడం సహజం.

అయితే, ఈ ప్రశ్నలకు కిట్టిటి సరైన జవాబులు రాబట్టాలంటే మరి రెండు శతాబ్దాలైనా వ్యవధి వస్తుంది. వైజ్ఞానిక రంగంలో పాదించే ప్రతి విషయం చివరకు సకల మానవకోటి సౌభాగ్య సుఖాలకు తోడ్పడగలదని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు గత చరిత్ర ఇందుకు ఆధారం ఒక్కొక్క సందర్భంలో పరిశీలించి పెంపొందించుకుంటూ అనుభవాన్నంతతో వారిచే అరిపిన తొలి ప్రయోగాలు అతి క్లిష్టంగా పరిణమించాయి. ఆ ప్రయోగాలనుండి టెక్నిషియన్, ఎలెక్ట్రిక్ మోటారు కొలిచి పరిశ్రమలలో సమర్థత పెరిగాయి. ఒక్కొక్కసారి రవంత ఆలస్యమవుతుంది కొలంబస్ యాత్ర మానవజాతి చరిత్రగతినే మార్చివేసింది అయితే ఇది జరగడానికి కొన్ని తరాలే పట్టింది

మనం సంవత్సరాల క్రితం శాస్త్రజ్ఞులు స్థిరంగా గ్రహించబడింది 1011లో అనే విమర్శకుడు ఇంకా కే అన్నాడుట్రై. ఎ. ఎస్. పి మాణిక్యం. ఎ. పి సుబ్రహ్మణ్యం అయ్యరే. వా వంజీవి వంటి పండితులు వ్యాసాలు పుస్తకాలు ఎన్నో వ్రాశారు.

కేవలం కంబ రామాయణానికి సంబంధించిన ఉత్తమ విమర్శ గ్రంథం ఒకటి ఈ మధ్య వెలువడింది. దిని పేరు కావ్య రామాయణం కర్త కె యస్ శ్రీనివాసన్ అనే ఒక ప్రభుత్వోద్యోగి 484 పుటల చక్కని రచన ఇది. రచయిత సంస్కృత ద్రావిడ భాషలలో పండితుడు కావడంవల్ల ఆయన కావించిన కంబరామాయణ వాల్మీకి ముని తులనాత్మక పరిశీలన సహృదయ రంజకంగా వుంది "వాల్మీకి రాముణ్ణే మానవుడు (నరః)అని పేర్కొన్నాడు ఉన్నత గుణ

డాక్టర్
చల్లా రాధాకృష్ణశర్మ

ములు ఒక్కచోట నెలకొన్న ఉత్తముడు. అయినా మానవుడే అ మహాకవిని అనవద్యుడు పరమగింది విషయవైవిధ్యంతోపాటు చక్కని తమిళశైలి ఈ పుస్తకానికి ప్రత్యేకత సమకూర్చింది. చిత్రకవి రామలింగస్వామి జీవితం, ఆయన కృతులు మొదలైనవాటిని విమర్శనా దృష్టితో పరిశీలించిన పొ శివజ్ఞానం రచించిన వళ్ళలార్ కట్టు ఒకటైనప్పటికీ (వళ్ళలార్ దర్శించిన పద్యాలు) ఉత్తమ రచన. ఈ రెండు పుస్తకాలకు సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.

ఇలా వ్యాస సంకలనాలు, కావ్య విమర్శలు మొదలైనవే కాక, కేవలం సాహిత్య విమర్శకు సంబంధించిన కొన్ని గ్రంథాలు కూడా వెలువడినవి. వీటిలో అళ జ్ఞానసంబంధం ప్రాచీన ఇలక్కియక్కట్టు (సాహిత్యకళ) యు వరద రాజన్ రచించిన ఇలక్కియ త్తిరన్ (సాహిత్య లక్షణ) ప్రసిద్ధములు. ప్రాచీన తమిళ కావ్యలక్షణాలను గురించి కి వ. జగన్నాథన్ ప్రచురించిన తమిళ్ కావ్యయంగళ్ గ్రామాణికమైన రచనలలో ఒకటి అనవచ్చు.

భాషాతత్వ శాస్త్రమునకు సంబంధించిన రచనలు కూడా కొన్ని వెలువడినవి. ము. వరదరాజన్ వ్రాసిన మొళివరలారు (భాషా చరిత్ర). అయినదే మరొకటి అయిన మొళినూల్ (భాషాశాస్త్రము). యస్. వైయాపురి పిళ్ళై రచించిన "పోల్కాత్తై విమర్శనం" మొదలైనవి ప్రత్యేక స్థానం రచనలు వచ్చి ఇరవయ్యవ శతాబ్దపు తమిళ వాఙ్మయాన్ని సుసంపన్నం చేశాయి. ముఖ్యంగా పరిశోధనా సాహిత్యాన్ని-పరిశీలించే "వరలుం తమిళ్ (విడుగుతున్న తమిళం) అనే గ్రంథం కూడా పేర్కొనదగింది. దిని కర్త సోపులే భారతి సాహిత్యమునకు సంబంధించిన రచనలు చాల వెలువడినవి వాటిలో కంబ్రహ్మం ఇటీవల సంతరించిన భారత దర్శనం అనే రచనలు ప్రత్యేకమైనవి.

(మిగతా రెండవ పేజీలో)

ఎంటెమోలజీ విభాగంలో ప్రయోగం జరుగుతున్న దృశ్యం

మహనీయుల ముచ్చట్లు

సి. ఆర్. దాసు ఔదార్యం

మానవతకు, దాతృత్వానికి, హుందాతనానికి మారుపేరు "దేశబంధు" చిత్తరంజన్ దాసు బారిస్టరుగా ఆయన పేరుకు వేల రూపాయలు ఆర్జించేవారు.

తన చిన్నప్పుడు తండ్రి చేసిన బాకీలను తాను పెద్దవాడు కాగానే తీర్చివేశాడు. ఆ బాకీలు ఇకరావని తాకీదు అతి పదులున్నా, తండ్రి చేసిన బాకీ ఒక్క పైసా మిగిలిపోయినా అది అయన స్మృతికి అవమానమని శ్రీ దాసు నమ్మకం

ఒకరోజున ఆయన తన గుర్రపు బగ్గీలో వీధిలో వెళుతున్నాడు మార్గమధ్యంలో ఒక ఇటలీయుడు సామగ్రి బయటపడవేసే వుంది. ఇటలీయుడు బయట నిలబడి వస్తున్నాడు. బగ్గీ ఆపి. అడిగినదు శ్రీ దాసు అక్కడివారు వ్రాశ్చంద్రా ఆ ఇంటి యజమాని ఎవరో బాకీపుడి. తీర్చలేకపోయినందున ఇంటిని ఇంటిలోని సామగ్రి బాకీదారు స్వాధీనం చేసుకుంటున్నారని అక్కడి వారు చెప్పారు తిరా చూస్తే. ఆ ఇంటి యజమాని ఎవరోకాదు - చిన్నప్పుడు తనకు ఎలిమెంటరీ స్కూలులో చదువు చెప్పిన మాస్టారే పి.టి.సి బాకీమొత్తం ఎంతో కనుక్కొని, పదివేల రూపాయలూ బాకీదారుకి చెల్లించి తన గురువుగారి ఋణవిముక్తుని చేశాడు శ్రీ చిత్తరంజన్ దాసు

—తుర్లపాటి కుటుంబరావు

టిష్యూనుంచి కార్బన్‌ను తీస్తున్న రోబరీ మిల్లు
శాస్త్రజ్ఞుడు డాక్టర్ సర్వేనా

తమిళంలో విమర్శా సాహిత్యం

కళింగాంధ్రప్రాంతంలో అగ్రవర్ణాలవారు "ష" కార ప్రయోగం ఎందుకు చేస్తారు?

శ్రీ

ఎల్లెస్సెన్ శర్మ

ఒక జాతి మాట్లాడే భాషకు, ఆ జాతి సంస్కృతీ, సంప్రదాయాలకు అవినాభావ సంబంధం వుంది. భాష పుట్టుపూర్వోత్తరాలను గురించి అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించిన పండితులలో చాలా మంది మానవ సంస్కృతి సంబంధమైన మహా సృష్టి భాష అనే వాస్తవాన్ని విస్మరించారు. అందుకే వారి ప్రతిపాదనలు పండిత పరిశీలకులకు, హేతువాద దృక్పథానికి తలవంచక తప్పలేదు.

భాషలో అనేక ధ్వనులుంటాయి. ఈ ధ్వనుల ఉచ్చారణ కొందరిలో స్పష్టంగా వుంటుంది. మరి కొందరిలో అస్పష్టంగా వుంటుంది. ఇంకొందరిలో అసలు కనిపించదు. దీనికి కారణం భాషకు నైసర్గిక మైన ధ్వనులు కొన్ని వుంటే, పరభాషా సాహచర్యం వల్ల వచ్చిన ధ్వనులు మరి కొన్ని వుంటాయి నైసర్గికమైన ధ్వనుల ఉచ్చారణ వ్యవహర్తలందరిలోను ఇంచుమించు ఒకే విధంగా వుంటాయి. కాని, అన్ని భాషలనుంచి ఎరువు తెచ్చుకున్న ధ్వనుల ఉచ్చారణలో తారతమ్యం తప్పక వచ్చి తప్పదు.

ఒకే ప్రాంతంలో ఒకటికంటే ఎక్కువ భాషలు వ్యవహారంలో వున్నప్పుడు ఆదాన ప్రదానాలు జరుగుతూ వుంటాయి. ఈ ఇచ్చి పుచ్చుకోడానికి అనేక రకాలైన కారణాలుంటాయని భాషాశాస్త్రవేత్తలు అంటారు. గౌరవాన్ని పెంపొందించుకోవడం—అవసరాన్ని తీర్చుకోవడం ఎరువు తెచ్చుకోవడానికి వున్న కారణాలలో ముఖ్యమైనవి. ఎరువు తెచ్చుకున్న పదాలను, ధ్వనులను తమ మాటలలో ప్రదర్శించాలనే తహతహ కొందరిలో ఎక్కువగా వుంటుంది. మిగిలిన భాషా వ్యవహర్తలకంటె తమకో ప్రత్యేకత వుందని నిరూపించుకోవడానికి ప్రయత్నించేవారు ఇలా పట్టుపట్టి ఉద్దేశపూర్వకంగా పరభాషాధ్వనులను ఉచ్చరించడానికి ప్రయత్నిస్తారు. ఈ ప్రయత్నంలో ఒక్కొక్కప్పుడు కృతక ప్రామాణికాలు కూడా సృష్టిస్తారు. ఈ దృష్టితో కళింగాంధ్ర మాండలికంలోని "ష" కారోచ్చారణను పరామర్శించడమే ఈ వ్యాసోద్దేశం.

సంస్కృత భాషా శబ్దాలు తత్సమతద్భవ రూపాలలో తెలుగు భాషలోనికి పుంఖానుపుంఖంగా ప్రవేశించాయి. ఈ తత్సమ శబ్దాలతోపాటు "ష" కారం తెలుగు భాషా స్రవంతిలో ప్రవేశించింది. శాతవాహనుల కాలంనుంచి ఆంధ్ర రాజులందరు ఈ సంస్కృత భాషను అందలం ఎక్కించారు. సంస్కృతమే రాజభాష. వారి దృష్టిలో సంస్కృత భాష వ్యవహర్తలే నాగరికులు. వారే విద్యావేత్తలు, విద్యాధికులు. తెలుగు భాష పామరజనులు, పాఠకజనులు మాట్లాడే భాష అరోజులలో తెలుగుభాషగా పరిగణింపబడేదో లేదో అనుమానమే. ఆ కాలంలో తెలుగు పామరజనుల నిత్య వ్యవహారంలో మాత్రమే పరిమితంగా ప్రయోగింపబడే దన్నమాట.

సంస్కృతం ఎంతగా అదరింపబడినా, ప్రజాసంబంధాల కోసం, రాజకీయ వ్యవహారాల కోసం కొంతలో కొంత తెలుగుభాషకు ఆశ్రయం వుండేది. పిన్నయ భారత రచనతో తెలుగుభాషకు గ్రంథస్థ గౌరవం లభించింది. అంటే ఈమధ్యకాలంలో తెలుగు భాష తత్సమయావంలో సంస్కృత పదాలను తనలో చేర్చుకుని పరిపుష్టమౌతున్న దన్నమాట. ఉదాత్త భావవ్యక్తీకరణకు విద్యావంతులు తత్సమాలను ఆశ్రయిస్తే, కొంచెం సాంఘికంగా, రాజకీయంగా తక్కువస్థితిలో వున్నవాళ్ళు తద్భవాలను సృష్టించారు తద్భవాలు ఏర్పడినప్పుడు వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ వర్ణవ్యత్యయాదిమార్పులు జరుగుతాయని వ్యాకర్తల మతం.

ఈ పరిణామానికి కారణం ఏమిటంటే పరభాషాపదాలను ఎరువు తెచ్చుకున్నప్పుడు తమ భాషా లక్షణాలకు అనువుగా పైభాషా లక్షణాలను మలచుకొని ప్రయోగించడం వ్యవహర్తల లక్షణం. ఆ కారణంగా ఏర్పడిన పదాలను తద్భవాలు (వికృతులు) అన్నారు. ఆనాడు సామాన్యుల వ్యవహారంలో వికృతులెక్కువే. ప్రతిదేయ భాషాధ్వనులు దేశీయ మూసలలోనికి దేశభాషాలక్షణాలతో మాత్రమే తెలుగులో ప్రవేశించాయి అంటే పై భాషాధ్వనులు తద్భవాలమూలంగా తెలుగులోనికి రాలేదన్నమాట. సామాన్యుల భాషపై భాషాధ్వనుల ప్రవేశాన్ని ఎత్తిచూపిస్తూ దేశీయతముద్ర నిలుపుకుంది.

తద్భవాలెర్పడినప్పుడు సంస్కృతభాషలోని "ష" కారం ఎలాటి పరిణామాలు పొందిందో పరిశీలిద్దాం. సంస్కృత పదాలలో "ష"కారం వ్యంగ్యంగా (మరో హలుతో కలియకుండా) వుంటే తెలుగులో "స"గా మారింది. ఉదా: రోషము-రోసము దేషము-దేసము సంస్కృతంలో "ష" సంయుక్తంగా ట కారంతో వున్నప్పుడు తెలుగులో "ట"కారంగా మారిపోయింది. ఉదా: గోషము-కోటము. కాషము-కట్టె సంయుక్తంగా కారంతో వున్నప్పుడు "క" గా మారిపోయింది. ఉదా: పక్షి-పక్కి. సంయుక్తంగా "ణ" కారంతో వున్నప్పుడు "క్ష" "న్న"గా మారింది. ఉదా: కృష్ణ-కన్న, విపుణ-వెన్నుడు. ఈ మార్పులను పరిశీలిస్తే సంస్కృతంలో "ష" కారయుక్తమైన పదాలలో "ష" కారం ఏదో మార్పు చెంది, తద్భవాలేర్పడ్డాయని తెలుస్తుంది. అంటే "ష" కారాన్ని తత్సమాలు తమతోపాటు తెలుగు భాషలోకి తెవడానికి ప్రయత్నిస్తే వికారాగమనాన్ని తద్భవాలు ప్రతిఘటిస్తూ వచ్చాయి.



తెలుగు భాషకు రాజాస్థాన గౌరవం లభించడంతో సంస్కృత భాషా వ్యవహర్తల ఆదిక్యం తెలుగువాడులో కొంత తగ్గింది కాని, పూర్వకాలం నుంచి సంస్కృతులుగా వెలుగొందిన కొంతమంది మాత్రం తమ తెలుగులో కూడా సాధ్యమైనన్ని సంస్కృత పదాలను (తత్సమ రూపంలో) ప్రయోగించేవారు. ఇంచుమించు ప్రతి తత్సమానికి సాధ్యమైనంత వరకు తద్భవాలుగా మార్చి, సామాన్యులు వ్యవహరించేవారు. పరితంగా తెలుగు భాషలో అనేక నూతన పదాలు ప్రవేశించాయి. పండితులు ఉదాత్తభావ వ్యక్తీకరణకు తత్సమాలను ఆశ్రయిస్తే పామరులు తద్భవాలను ఆశ్రయించారు. పండిత పామరులను వేరుచేస్తూ పండితుల ఆదిక్యానికి గుర్తుగా వుండే సంస్కృతభాష ప్రాబల్యం తగ్గిపోయింది. కాబట్టి పండితులందరు తత్సమాలను ఆశ్రయించి సంస్కృత భాషాధ్వనులను ముమ్మరంగా తమ భావలో ప్రయోగిస్తూ ఆ ధ్వనులను ప్రయోగించని తద్భవాలను ఆశ్రయించేవారి కంటే ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొన్నారు. అంటే తత్సమ పదభూయిష్టమైన తెలుగు మాట్లాడేవారు పండితులు. తద్భవదేశ్య పదాలతో కూడిన తెలుగు మాట్లాడేవారు పామరులు అనేదాన్నికి గుర్తుగా వుండే సంస్కృతభాష ప్రాబల్యం తగ్గిపోయింది. కాబట్టి పండితులందరు తత్సమాలను ఆశ్రయించి సంస్కృత భాషాధ్వనులను ముమ్మరంగా తమ భావలో ప్రయోగిస్తూ ఆ ధ్వనులను ప్రయోగించని తద్భవాలను ఆశ్రయించేవారి కంటే ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొన్నారు. అంటే తత్సమ పదభూయిష్టమైన తెలుగు మాట్లాడేవారు పండితులు. తద్భవదేశ్య పదాలతో కూడిన తెలుగు మాట్లాడేవారు పామరులు అనేదాన

"మంచికి మరో పేరు"లో ఎన్. టి. రామారావు

చిత్ర సమీక్ష:

"ఆడవాళ్లు-అపనిందలు"

మదుబాబు అజెడికారి జారి. దయకలిగిన సద్గుణాలంతా మదుబాబుకు తల్లి తండ్రి లేకపోయినా ఆలోటును భర్తీచేసి అతని ఆస్తికి ట్రస్టీగా వుంటాడు రాజారావు రాజారావు కుమారుడు ప్రేమకుమార్ స్వభావాలకు భావిస.

వసంత అనే అందాలరాశి ప్రేమిస్తున్నాడని తెలుసుకున్న రాజారావు మదుబాబుకు, వసంతకు వివాహం జరిపిస్తాడు. వారి దాంపత్య జీవితం పరిపూర్ణంగా వసంత నెల తప్పుతుంది. వర్కర్స్‌కు లోనై ఇన్వెస్టిగేషన్ కోసం మదుబాబు వసంత ఏడవ మాసంలోనే ప్రవాసం తడానికి హాస్పిటల్‌లో చేరి ప్రసవించలేక తల్లి, బిడ్డ పోతారు. హాస్పిటల్‌కు తరలించి మదుబాబు మార్గమధ్యంలో కారు ప్రమాదంలో నేత్ర దృష్టికోల్పోతాడు దాంతో అతని జీవితానికి అంధకారం ఏర్పడింది.

మదుబాబు నే హితుడు వేణు తదుపరి పూర్తిచేసుకొని రెండేళ్లు వస్తూంగా అతని పరిచయమవుతుంది తీరా రైలు విజయవాడ చేరేలోపుటికి రాజమండ్రి వెళ్లాల్సిన అతని ప్రయాణం విజయవాడలోనే ఆగిపోతుంది. తనకు తెలిసిన డాక్టర్ సుశీల ఇటీవలే రిక్షాలో బయలు దేరగా రిక్షా వారు వెళ్ళ గృహానికి వెళ్ళగా అక్కడ ప్రేమ్ కుమార్ సిద్ధమవుతాడు పోలీసులదాడి పరిణామగా పోలీసు అయిన అతని విడుదల అవుతుంది. పోలీస్ స్టేషన్‌లో ఆ దృశ్యాన్ని వేణు చూస్తాడు అతని తన ఇంటికి వెళ్లగానే కన్నతండ్రి పెళ్ళిచూపులకు ఎర్పాట్లు చేస్తాడు. పెళ్ళికొడుకు జరోకాదు తనను పోలీస్ స్టేషన్‌లో చూసిన వేణు అతని ఎక్కడివారి అని నిందమోపి పెళ్ళాడు లేచి పెళ్ళిపోతాడు అతనికి వెతికి దారి లేక ఆత్మహత్యకు పాల్పడింది. ఒక విద్యావంతుడు దక్షిణం కావాలనుకుంటాడు అతనికి వెతికి గత్యంతరం లేక ఉద్యోగాన్వేషణలో అదృష్ట వశాత్తు మదుబాబుకు వెల్లడరీ ఉద్యోగం సంపాదిస్తుంది.

అతని సాహచర్యంలో మదుబాబు అందు పైనప్పటికి తన హృదయంతో అన్ని వివరాలను గ్రహిస్తాడు. కళ్ళు, కమిటిపోతున్న మదుబాబు నేత్రాలకు ఆపరేషన్ జరిపించగా నేత్రదృష్టి వస్తుంది

ప్రేమకుమారి ఇ టోనుంచి వగలు దొంగిలించుకు పోతుండగా అది పసిగట్టిన అతని మదుబాబు అతని వెంటపడి ప్రేమకుమారికు బుద్ధిచెబుతాడు ప్రేమకుమారి కాళ్ళు అతని అప్పుడే అక్కడకు వచ్చిన రాజారావు బుజ్జగిస్తాడు ప్రేమకుమారి కె ఇక వేరే తాడు. మదుబాబు అతనిను వివాహమాడుతాడు.

రాజారావుగా గుమ్మడి డెలాగ్ తెలివరిలో కొత్తరకం చూపించాడు. మదుబాబుగా కృష్ణంరాజు ఉత్తమ నటన ప్రదర్శించాడు వసంతగా శుభ కొద్దినేపే కనిపించినా ప్రేక్షకులను తన నటనతో ముగ్ధులను చేస్తుంది అతిగా జయంతి కరుణరస పూరితంగా నటించి ప్రేక్షకుల హృదయాలు పొందుతుంది. గెస్టుగా వగేష్ ఇతరులతో కలిసి దర్శకుడు హాస్యాన్ని సృష్టించాడు ఇంకా ఈచిత్రంలో రాక్షి రంగారావు సుశీల ప్రభాదేవి రాధా కుమారి, సత్యప్రియ మొదలైన నటులు నటించారు. హాలం జటుమోలిని. కూత, అనర్గల వృత్తిగా బాగుంది. కూడా యస్. వి. బాలసుబ్రహ్మణ్యం పాడిన "కనుకనులు కలవనుకుంటే మౌనం మనసూ మనసూ పిలుచుకుంటేగానం" అనే పాట హిట్ అవుతుంది.

లక్ష్మీరమణి శంకర్ ప్రాసిన అర్థవంతమైన కథకు దాసు గోపాలకృష్ణ మాటలు ఎడుపుగా సాగిపోయాయి. టి. యస్. ప్రకాష్ ఛాయాగ్రహణ అద్భుతంగా వుంది జి. కె. వెంకటేష్ సంగీత దర్శకత్వంలో పాటలు మధురంగా వున్నాయి.

టి. యస్. నారాయణ స్క్రీన్‌ప్లే దర్శకత్వం ప్రతిభావంతంగా వున్నది.

హెచ్. కె. చంద్రశేఖర్ నిర్మించిన ఈ చిత్రాన్ని అందరికీ శ్రీ తిరుపతి పిక్చర్స్‌వారు విడుదల చేశారు.

"మనస్సాక్షి"లో లలిత

వర్ధమాన నటి కుమారి లలిత

సీతారామాంజనేయ మూవీస్ వారు నిర్మిస్తున్న "మనస్సాక్షి" చిత్రంలో ఉపకథానాయిక పాత్రను పోషిస్తున్న నూతన నటి కుమారి లలిత (ఉమ)గా మారిపోవడం చిత్రప్రేమికుడు మరో కథానాయిక అనిపించం ఏనే భావం కలుగుతుంది.

విశాఖపట్నానికి చెందిన కుమారి లలిత చిరుప్రాయంలోనే నాటకాలలో డాన్సుమాస్టర్ శ్రీ బి ఆర్ మోహనరావు వద్ద భరతనాట్యం, శ్రీ వేదుల సత్యనారాయణ వద్ద కూచిపూడి నృత్యం నేర్చుకుంది 1966 లో రాష్ట్రస్థాయిలో కూచిపూడినృత్యంలో సెకండ్ ప్రైజ్ పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతి అందుకుంది అప్పుడప్పుడు రేడియో నాటకాలలోనూ పాల్గొంటుంది.

అవకాశం, వాడికోసుకోవడం. నాటకరంగం అవసరం వున్న కుమారి లలితకు చిత్ర సీమలో స్థిరత్వం సంపాదించుకోడానికి అని సోపానాలు కాగలవు

గ్లామర్ పాత్రలేగాక పవిత్ర పాత్రలను కూడా ధరించి ప్రేక్షకుల ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్న దీక్షకుమారి లలిత

ప్రతిభావంతుడు "మనస్సాక్షి" చిత్రంలో నటించే అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలు జి. బాబూరావు అమరా రాజు సుబ్బారావులకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నది

"లంబాడోళ్ల రాందాసు"లో చలం, రోజారమణి

గీత్ గాతా చల్

కథనం. నరేశ్ నాయకా నాయికలుగా రాజశ్రీ ఫ్యాక్టర్ క్రింద నిరాశ తారాచంద్ బర్జాత్య ఎత్తరంగులలో హిందీ నాగ్ దర్శకత్వంలో నిర్మించిన సంగీత ప్రధానమైన ఈ చిత్రం ఇద్దరు అమాయకుల మధ్య మనోహర ప్రణయ ప్రతిబింబం.

రమ్యమైన సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని విజయవాడలో త్వరలోనే రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేటులిమిటెడ్ వారు విడుదల చేస్తున్నారు.

ఫకీరా

తమ తరి దిండ్రులను తంపిన స్మగ్లర్లను దొంగలను ఆ సొమ్ము తరిగి పోలీసులకు అందజేసే విజయ్‌గా శశికపూర్. అవ్వ అని తెలియక తత్తికటిని అమ్మగా దానిడిన జోంగ్‌పా అమితాభ్ బచ్చన్ మదన్ పురి. వినవాత్మ ఇ పెకర్. అవలా వచ్చిదేవ్ సత్యనారాయణ ముప్పుగు వారితో వ్యాపిస్తి పిక్చర్స్ బ్యానర్ క్రింద ఎన్. ఎన్. సిప్పీ ఈస్మాన్ కలరీలో నిర్మించిన హిందీ క్రియాం చిత్రం. దర్శకుడు దీక్షిత్. సంగీతం రవీంద్రజైన్. విడుదల ఎన్మిలా పిక్చర్స్‌ద్వారా నవంబర్ నెల.

రాజా

రామ్ పోలీసు అధికారిగ, రాజా నివిమా స్టారి కావాలని ఆశాక్షించే విద్యార్థిగా రిషి కపూర్ ద్విపాత్రాభినయం ప్రత్యేకాకర్షణగా సుజాతా సిన్హా. ఆ సొజాత్ శేఖర్. అమితాభ్ బచ్చన్ ముప్పుగు వారితో డబ్బాయుకపాజీ పిరాంస్ టా. సరీ క్రింద ఆడతో ఎం. ఎస్ ఏ వప్పుడేవన్ ఉస్మాన్ కలరీలో నిర్మించిన హిందీచిత్రమిది దర్శకుడు కె శంకర్ సంగీతం : ఆర్. డి. బర్మన్. ఆంధ్ర సీడెడ్‌లో విడుదల శ్రీ సత్య పిక్చర్స్ ద్వారా.

'ఓమనిషీ తిరిగిచూడు'

ప్రగతి పథంలో భారత దేశం ముందంజవేసే ప్రపంచదేశాలలో తలమానికంగా నిలవాలన్న ప్రధాని ఇందిరాగాంధి ద్విసూత్ర ప్రణాళికా సఫలకారికి కిరాయాకల్పన గావించి "ఓ మనిషీ తిరిగి చూడు" అని పేరు పెట్టారు. దసరి నారాయణరావు ఈ శంకరావ ద్వనులను నిడదవోలు ప్రసారం చేయబోతున్నారు. నిర్మాత దిడ్డి శ్రీహరిరావు సంగీతం—ఘాయాకరంగా అను రమేష్‌నాయుడు, కె ఎస్. మణి; పలని అనువల్లవిలను సి. నారాయణరెడ్డి స్వయం చిన ఈ చిత్రం నవంబరులో విడుదల కాగలదు. పూర్ణచారు అందిస్తున్న ఈ చిత్రంలో మురళీమోహన ఈశ్వరరావు మోహన బాబు పేకేటి జయసుధ. జయచిత్ర కె విజయ నిర్మల మున్నగువారు నటించారు.

చిత్రజ్యోతి

"జన్మ జన్మల బంధం"లో వాణిశ్రీ

రాగాలు-అనురాగాలు

తమిళనాడులో రెండు వందల రోజులకు పైగా దిగ్విజయంగా ప్రదర్శింపబడిన "తిలాణా మోహనాంబాళ్" ఈస్ట్‌మన్ కలర్ చిత్రాన్ని శ్రీ వట్టికూటి సుబ్బారావు "రాగాలు-అనురాగాలు" అన్న నామకరణంతో తెలుగులో అనువదించారు. సంగీత రసభరిత దృశ్యకావ్యంగా రూపొందిన ఈ చిత్రంలో శివాజీ గణేశన్ పద్మిని మనోహర నాగేష్ బాలాజీ తంగవేలు ప్రభృతులు నటించిన ఈ చిత్రం ఈ నవంబరులో విడుదలయ్యేందుకు సర్వమవుతోంది శ్రీ వట్టికూటి సుబ్బారావు సమర్పించే ఈ చిత్రానికి నిర్మాత శ్రీ కె తిరుపతి వెంకటస్వామి. నందిని స్క్రీన్స్ పతాకం క్రింద అనువదింపబడిన ఈ చిత్రానికి మాటలు-పాటలు రాజశ్రీ లిఖించారు. సంగీతం: కె. వి. మహాదేవన్. ఈచిత్రాన్ని బాను పిక్చర్స్ రిలీజ్ చేస్తారు.

"ఈనాటి బంధం ఏనాటిదో"

శ్రీ ఎం బాలయ్య సమర్పించు అమృతా పిలింస్ చిత్రానికి "ఈనాటి బంధం-ఏనాటిదో" అన్న నామకరణాన్ని నిర్ణయించారు. కె. ఎస్. ఆర్. దాసు దర్శకత్వం నిర్వహిస్తున్న ఈచిత్రంలో కృష్ణ బాలయ్య సత్యనారాయణ. ఏ నాగభూషణం అలు రామలింగయ్య. రావికొండలరావు జయప్రద. జయలక్ష్మి నందిరీబాయి రాధాకుమారి ముప్పుగు నటీనటులు నటిస్తున్నారు శ్రీ ఎం. బాలయ్య రూపొందించిన ఈ చిత్రకథకు శ్రీ అప్పలాచార్య మాటలు వ్రాశారు సంగీతం: ఎస్. రాజేశ్వరరావు కెమెరా: ఎస్ ఎస్. లాల్ నిర్మాతలు: అలపర్తి పూర్ణనారాయణ మన్నవ వెంకట్రావ్. శ్రీ పిలింస్ విడుదల

గుడివాడలో డిశంబర్ 11,12 లలో ఫిలింఫాన్స్ సభలు

విజయవాడ అక్టోబరు 28— ఆంధ్రప్రదేశ్ పిలింఫాన్స్ అసోసియేషన్ 26వ వార్షిక మహాసభలు 10/11 డిశంబరు 11,12 తేదీలలో గుడివాడలో జరిపాలని రాష్ట్ర పిలింఫాన్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం మొన్న విజయవాడలో నిర్ణయించింది.

ఈ సందర్భంలో మహాసభల నిర్వహణకు కృష్ణా జిల్లాపరిషత్తు మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షుడుగాను, శ్రీ ఆట్టూరి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగాను ఆహ్వానసంఘం ఏర్పడింది. వివరాలు త్వరలో ప్రకటింప బడితాయని రాష్ట్రపిలింఫాన్స్ అసోసియేషన్ కార్యాలయంవారు ప్రకటిస్తున్నారు.

"జీవితంలో వసంతం"లో సుధ, ప్రభ, రాజేశ్వరి, చంద్రకళ, జగ్గయ్య

భూగోళం, కుజగ్రహం

(5వ పేజీ తరువాయి)

సంవత్సరాలలో మనలోకంలో వాతావరణం మార్పులు వస్తున్నవనడానికి విషాదకర మైన ఆధారాలు కనుపిస్తున్నాయి ఇక్కడ ఏమి జరుగుతున్నదో అవిమ్యత్తులో ఏమి జరుగుతున్నదో కుజగ్రహం మనకు చెబుతున్నది వాతావరణంలో పరిణామాలు తీసుకు వచ్చే శక్తులనుఅవగాహనచేసుకోవలసినంత ప్రధాన విషయం మరొకటి వుంది మన లోకాన్ని రక్షించుకోగల సాధనాలను సంపాదించుకోవడం నేటి మన తక్షణావశ్యకత. కుజగ్రహంలోని హీన పీడనం శుక్రగ్రహంలోని అత్యుష్ణం అధిక పీడనం. ఇవి భూలోకానికి సంభవించకుండా చూసుకోవాలి.

అంగారక గ్రహ పరిశోధనలో అందరి ఆసక్తి అక్కడ జీవజాలం వున్నదా? లేదా? అన్న అంశం మీద లగ్నమై వుండటం సహజం. కుజలోకంలో సూక్ష్మజీవ సూక్ష్మక్రిములున్నా అదిపిజ్ఞానశాస్త్రానికి మాత్రమే కాకుండా తత్త్వశాస్త్రానికి, మతానికైతే ప్రధాన విషయం కాగలదు.

వైకింగ్ పరిష్కరించవలసిన ఒక బృహత్ సమస్య ఇది. సమస్త ప్రాణికోటి ఎక్కడివున్నా. అది భూలోకంలో జీవజాలంలో జరిగే ప్రక్రియవంటి వాటిమీదనే ఆధారపడివుండాలా? అంగారక జీవజాలం కేకూడా భూలోకంలోని మనుషులు ఇతర ప్రాణులకు వర్తించే రసాయనిక నిర్మాణ సిద్ధాంతాలే వర్తించేటట్లయితే, ప్రాణికోటి ఎక్కడ వున్నా-అది ఒకటే అని మాచిస్తుంది.

అలా కాక, అంగారక లోకపు ప్రాణి నిర్మాణం పూర్తిగా భిన్నమైనదని తెలిసట్లయితే అది కొత్త జీవశాస్త్ర వైద్యపరిశోధనకు దోహద మిస్తుంది. ఇప్పుడు వైద్యులు ఇచ్చే బొవరాలలో అనేకం ప్రపంచంలో తెలియని ప్రదేశాలకు వెళ్ళి జరిపిన అన్వేషణలద్వారా తయారై సద్వినియోగ పరచబడినవి. ఈ సందర్భంలో గుర్తుంచుకోవడం అవసరం ఇదే పద్ధతి అంతరిక్షానికి వర్తిస్తుంది

కుజగ్రహంలో ప్రాణికోటి వున్నదని తెలిసినప్పుడు కలిగే ఆశ్చర్యం ఉత్తేజం కంటే ముఖ్యమైనది మానవుని ఆలోచనలలో రాగల మార్పులు. ఒక్క సూక్ష్మక్రిమి కుజలోకంలో కనబడినా మనం గడుక అవకాశం వున్న ప్రతిచోట జీవజాలం అవతరిస్తుందన్న సిద్ధాంతం నిజమవుతుంది అప్పుడు మనం నూతనోత్సాహంతో నక్షత్రాల కేసి చూస్తాము ఈ మహా విశ్వంలో మనం ఒక్కరమే కాదు: పాలవుంతపొడవునా వున్న ఎదేవేల కోట్ల సౌర కుటుంబాలలో ఎక్కడైనా అన్యవాసికత కలుగుతుంది అన్న భావం మనలో కలిగినప్పుడు పొందే మహోన్నత పర్యవసానాలు అనేవి

ఒకవేళ ఇప్పుడు అంగారక లోకంలో ప్రాణికోటి లేకపోయినా జరిగిన పక్షే శతాబ్దిలో అది ఆవిర్భవించనూవచ్చు బంధ్రమండలం తరువాత మన మరొక నరిహద్దు కుజగ్రహం. భవిష్యత్తులో సృష్టికారిణి శాస్త్ర పరికరాల సహాయంతో అక్కడి మనం మనలను ఏర్పాటుచేసుకోవచ్చు. అక్కడి అజాత అవకాశాలను సవాళ్ళను ఎదుర్కొనవచ్చు.

ముందు శాస్త్రజ్ఞులు. తరువాత ఇంకా వీర్లు ఆ తరువాత సాహసికులు ఆ పైన పరిపాలనాదక్షులు అక్కడికి యాత్రలు సాగిస్తారు చరిత్రలో మలిభాగం అప్పుడు ప్రారంభమవుతుంది. అంగారక లోకపు బంగారు మైదానంలో పైకింగ్ బంగారాన్ని కనిపెట్టి పటయితే—ఒకనాటికి ఆ లోకానికి వలస వెళ్ళినవారికి బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ సమస్యలు వుండకపోవచ్చు.

తమిళ సాహిత్యం

(5వ పేజీ తరువాయి)

జ్ఞానకూర్మ తనిని, కె రాజారాం, వెంకట స్వామినాథన్ వంటి యువ కవులు ఎలుగు వుమ సాహిత్య వ్యాసాలు వెలయిస్తున్నారు స్వామినాథన్ ప్రచురించిన "వావెయుం వాళెయుం" (అంగనాఅరటి) అనేవ్యాసం సంకలనం ప్రశస్తమైనదిగా భావించబడుతున్నది

సాహిత్య చరిత్ర గ్రంథాలు

రా. రాఘవయ్యంగారు యస్ రామస్వామినాయుడు ప్రభృతులు తమిళ వాఙ్మయ చరిత్రను రచించారు. కాని శతాబ్దంవారీగా తమిళ సాహిత్య చరిత్రను వ్రాయడానికి ఆరంభించినవారిలో అయ్యలు టి. ఎ సదాశివపండార్ తార్, ము అరుణాచలం అనే ప్రసిద్ధులందరికు శతాబ్దులవారీగా తమిళ సాహిత్యచరిత్రను ప్రకటిస్తున్నారు ఇప్పటికే పదహారు పుటలు వెలుగులోకి వచ్చినవి ఇటీవలదు వరదరాజ: తమిళ సాహిత్య చరిత్రను సాధికారంగా సంకలించారు.

ఇది వెలుగు చూచిన ఆరు నెలలలోగా నే ఏ ప్రతులన్నీ అయిపోయినవి ఏ బాల సుబ్రహ్మణ్యం ప్రభృతులు కళాశాల విద్యార్థుల ఉపయోగార్థం సంగ్రహ వాఙ్మయ చరిత్రలు ప్రకటించారు

ఇక పండిత పరిశోధకులైన టి. వి. మీనాక్షి సుందరన్ ఆంగ్లంలో తమిళ భాషా సాహిత్యములను గురించి తక్కువ గ్రంథాలు ప్రకటించారు. అలాగే ఎస్. వైయాపురి పిళ్లై కూడా ఆంగ్లంలో తమిళ వాఙ్మయ చరిత్రను ప్రకటించారు భాషాభిమానులకు చోటివ్వక. సత్యాన్వేషణకే ప్రాధాన్యమిచ్చి ఈ యిద్దరు రచయితలు వాఙ్మయ చరిత్రలు వెలయించినప్పటికీ ప్రత్యేకత తమిళ పండితులద్వారా తిరువళ్లువరి మహాకవి అతిప్రాచీనుడైతే వైయాపురిపిళ్లై అభిప్రాయం ప్రకారం అయన క్రీస్తుశకం 6 శతాబ్దులో జీవించినట్లు చెప్పవచ్చు అలాగే కంబకవి విషయంలోను ప్రాచీనులు కంబరి కాలం 9 10 శతాబ్దులని నిర్ణయించగా అయన 12వ శతాబ్ది అని నిర్ణయించారు. అయితే ఈ అభిప్రాయాన్ని నేటి తమిళ పండితులు కొందరు అంగీకరించడం లేదు సత్యాన్వేషణమే పరిశోధకుని ధ్యేయమై వుండాలని తలియజేయడానికే ఈ విషయాలు ఉదహరించాను

ఈ సందర్భంలో మయిలాపూరి వెంకట స్వామిరచించిన తమిళముంతమిళ (త్రైమూ తమిళమూ) బౌద్ధముం తమిళం (బౌద్ధమూ తమిళమూ) జైనముం తమిళం, (త్రైనమూ తమిళమూ) అనే గ్రంథాలు పేర్కొనదగినవి. జైన బౌద్ధ క్రైస్తవ మతానుయాయులు తమిళ భాషా సాహిత్యానికు చేసిన సేవ వీటిలో వివరించబడింది. తమిళ సాహిత్యమునకు సేవచేసిన మహామహులు రచయితలను గురించి అయిలి రిహీం అనే రచయిత "ముస్లిం తమిళ్ పులవర్ గళ్" అనే ఉద్గ్రంథం సంతరించారు ఇంకా యిం. రాజమాణిక్యం మొదలైన పండితులు సాహిత్య చరిత్ర రచనకు తోడ్పడే వ్యాసాలూ గ్రంథాలూ రచించారు

జీవిత చరిత్ర, స్వీయ చరిత్ర

ప్రతి రాజవలను వెలువడినట్లుగానే, మహాకవులను గురించి మహనీయులను గురించి తమిళంలోనూ ఎన్నో రచనలు వెలువడినవి. అయితే అవన్నీ జీవిత చరిత్రలు కావేమో! అని జీవిత కథలు, జీవిత చరిత్ర రచన ఒక కళ. ఈ దృష్టితో చూస్తే. అసలే జీవిత చరిత్రలు తమిళంలో వెలువడలేదేమో అనిపిస్తుంది.

పండిత ప్రతాపులైన ఉ వే. స్వామినాథయ్యరు తమ గురువుగారియిన మీనాక్షి సుందరం పిళ్లైని గురించి తక్కువ రచన చేశారు. అలాగే స్వీయచరిత్ర రచనలోను అయనే మార్గ దర్శకులు అదు వి. క. ప్రాసిన వాళ్కైక్కురిప్పుగళ్ (జీవిత తరంగములు) అత్యాదరణ పొందినవి. టి. యస్. యస్ రాజన్ స్వీయ చరిత్ర అయిన నినైవు అలైగళ్ (స్మృతి తరంగాలు) మొదలైనవి కన్నీ స్వీయ చరిత్ర గ్రంథాలు. ము పొ శివజ్ఞానం ప్రభృతులు వీరవాండ్య కట్టబొమ్మన్ వంటి మహనీయులను గురించి తమిళంలో ప్రశస్తరచనలు చేశారు

అయితే, ఉత్తమ జీవితచరిత్ర అని శిష్టాదగిన గ్రంథం రాంకృష్ణలీలనుంచి వెలువడింది దీనిపేరు 'డాక్టర్ రంగారావు' 48 అధ్యాయాలలో 372 పుటలలో సాగిన గ్రంథం ఇది 'మానవజాతి వ్యాధులను పోగొట్టుటానికే నేను పుడుతున్నాను' అనే కృతనిశ్చయంతో వైద్యశాస్త్రం అధ్యయనం చేసి తన యావజ్జీవితాన్ని తన వైద్యశాస్త్ర విజ్ఞానాన్ని లోకంతో పంచుటతో బాటుపడితేరని నిమిత్తం వివిధోద్యమించిన కారుణ్యవాది. మహా వీ యు మదాక్టర్ రంగారావు ఆయన కుటుంబసభ్యులు ఎందరో డాక్టరు ఇతరులు-ముప్పుగు వారి సందరిని సంప్రతించి బహు పరిశ్రమ చేసి వివరణ సేకరణ కావించి వలగుంకీ అనుమయ్యే శైలిలో రంగారావు జీవితచరిత్రను రచించిన రచయిత తిరుకృష్ణన్ ఎంత కొనియాడినా ఇంకా తక్కువనే వా అభిప్రాయం. జీవితచరిత్ర గ్రంథాలలో ఇది తలమానికం: రచయిత్రని అభినందిస్తూ రంగారావుగారి ధర్మపత్ని కమలా రంగారావు ఇలా వ్రాశారు: "ఆయనతో నేను 31 సంవత్సరాలు కాపరం చేసినట్లు పేరు కాని, లెక్కపెడితే నాతో ఆయన 31 రోజులు కూడా కాపరం చయ్యలేదు; బాధపడేరోగులకోసమే ఆయన తన జీవితాన్ని అర్పించారు. ఆయన అలా చెయ్యడం నాకు పరిపూర్ణమైన ఆనందం.....నంత గుండె దిటవనిని అంటులేని బాధలయ ఉబ్బు మీద వ్యామోహం అణుమాత్రమైనా లేదు ఇతరులకు సేవచేయడం కోసమే తాను జన్మించానన్న ఒక దృఢ నిశ్చయం— ఇవన్నీ నాకు తరువాత బాగా తెలిశాయి"

ఈ సందర్భంలో ప్రముఖ రచయిత, పండితుడు అయిన పి. శ్రీఆచార్య రచించిన శ్రీ రామానుజరి (రామానుజాచార్యులు) అనే పుస్తకం కూడా బహుదా ప్రశంసింపదగింది. దీనికి సాహిత్య అకాడమీవారి బహుమతి లభించింది.

రాజాజీ సాహిత్య సేవ

ఇక ఆధునిక తమిళ సాహిత్యానికి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రాజాజీ చేసిన సేవను ప్రస్తుతించకపోతే ఈ వ్యాసానికి అది ఒక లోపమవుతుంది. అయన చక్రవర్తి తిరుమగన్ (చక్రవర్తి తనయుడు) 'వ్యాసరీ విరుందు'(వ్యాసుని విందు) 'ఆత్మ కథై' మొదలైనవి ప్రశస్తములైన రచనలు రామాయణ భారత కథలను అనువదించడంగా అయన వివరించారు. పౌరాణిక ప్రయోజనం కల కథానికలు వ్రాశారు.

రాజాజీ తమిళ వచన శైలిలో అస్పష్టత అనేది కలుగకూడదనే వేటికీ తనవిధం పదు కథాడంబరం గిడదు లలితమైన శైలి వ్యావహారిక భాషావాడి తడుక్కాన్ తడుముంతరం మొదలైన వాటికి అయన వ్యాఖ్యలు వ్రాశారు వారి బాలికలను ఉద్దేశించి కన్నమ్మ కాన్ కుడు(కల్పనాలు) అనే నీతికథల సంపుటి ప్రకటించారు తమిళ కవయిత్రి అవ్వైయారుని గురించి ఆంగ్లంలో పుస్తకం వ్రాశారు.

(మిగతా వచ్చే వారంలో)

"చక్రధారి"లో అక్కినేని

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్నిరకాల మచ్చలను. ఎడుపురంగును మా ప్రత్యేక మందు అయిదు రోజులలో హామ్సును త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారమునిమిత్తం ఒక సీసామందు ఉచితంగా ఎంపబడును మెటనే వ్రాయండి వివరాలకు:

BHARAT AYURVEDASHRAMR
P. O. Katri Sarai (Gaza)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

మేజరు ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ

శ్రీశైలం ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ

కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

నెం. 2SE/76-77 మరియు సవరణ

పైన పుహరించిన టెండరు నోటీసు నందు కనబరచిన కండిషన్లు హౌసు నిర్మాణము పనికిగాను ఈ దిగువ సుదిహరించిన విధముగా టెండరు వాయిదా వేయబడినది

1 టెండరు తీసికొనుటకు చివరి తేదీ 22-11-76 సాయంత్రము 4.00 గంటల వరకు

2 టెండరు పారములకు దరఖాస్తులు తీసుకొనుటకు చివరి తేదీ 12-11-76.

3 టెండరు పారములు ఇచ్చుకాలము 15-11-76 నుండి 18-11-76 వరకు

మిగతా వివరములలో మార్పులేదు.

శ్రీశైలం డాం ఈను పోస్టు
16-10-76

సూపరింటెండింగు ఇంజనీరు,
కర్నూలు సర్కిలు శ్రీశైలం ప్రాజెక్టు.

SF( )08/DI/CH/2994M/18-10-76

రాశిఫలం

24-10-76 మొదలు 30-10-76 వరకు

గ్రహస్థితి: మేషంలో కేతువు; వృషభంలో గురువు; కర్కాటకంలో శని; బుధుడు 28వ తేది మధ్యాహ్నం 1 గంట వరకు కన్యలో తరువాత తులలో; తులలో సూర్య శుక్ర రాహువులు; వృశ్చికంలో శుక్రుడు; ధనుస్సు తుల వృశ్చిక మకరరాశులలో.

వేయకనగవస్తు మూడు దరలు ఈ వారమంతా తెలిగా ఉంటుంది.

* * *

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

వివాదాలు పరిష్కారమవుతాయి. ఈ సందర్భంలో మీరు ఆశించినదానికన్నా ఎక్కువగా లాభం పొందుతారు. అవకాశం చూచి, కొందరువారంపొందడానికి ప్రయత్నిస్తారు వివాహం వంటి శుభకార్యాలు జరుగుతాయి ఈ వారం అవి సంవాదిస్తాయి. ఆరోగ్యం చెప్పే మాటలు లున్నవి. ఏనోటాల మీద దానాలంగా డబ్బు అప్పు ఎడతారు. 27,28 తేదీలలో డబ్బు ఇబ్బందులు; జాగ్రత్త.

వృషభం : (కృత్తిక 2,3,4 పాదాలు) రోహిణి, మృగశిర 1.

ప్రోత్సాహదాయకమయిన వారమే. అయితే మీకు రావలసిన డబ్బు వస్తువులు రాబట్టుకోవడానికి వివాదాలకు దిగవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాలు ఎక్కువగా జరిగినట్లు కనబడిన. మీ చేతికి మిగిలే లాభాలు తక్కువ. కొత్త పనులు కలుపుకొంటారు. గౌరవ పదవులు సంపాదించుకొంటారు. 29 30 తేదీలలో. ముఖ్య పనులను గురించి ఆశాంత వార్తలు; అనారోగ్యం.

మిథునం : (మృగశిర 3,4 పా. ఆరుద్ర పునర్వసు. 1, 2, 3 పా.

ముందు లాగాలకొలదీకన్నా జరిగిపోయిన కాలమే మనిదినిపించే సంఘటనలు జరుగుతాయి. ఈ వారం డబ్బు విషయంలో చాలా తృప్తికరంగా ఉంటుంది రాజకీయాలలో విజయం పొందుతారు పొత్తులకు దాని దిగువ ప్రదేశాలలో తీవ్రమయిన బాధలు కలుగుతాయి దూరపు ప్రయాణాలు ఉత్సాహవంతంగా సాగుతాయి. 21 26 తేదీలలో ఆకస్మిక ఖర్చులు; భూముల మీద ఇళ్ళమీద ఇబ్బందులు

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేషం

మీ ఆంతట మీదు సహాయం చేస్తామంటే మీకు విసుగు కలిగినదా? వేదిచి. లాభం పొందడానికి ప్రయత్నిస్తారు కొందరు ప్రజాసమూహంతో పరిచయం కలిగించుకొంటారు. రాజకీయాలలో ఆత్మగౌరవం వ్యాప్తిపొందేవారుకు ప్రయత్నిస్తారు మీ దినదాయం గత వారంకన్నా పెరుగుతుంది. కోపం తగ్గించుకోవలసి భూములను వృద్ధిచేసుకొనే అవకాశం కలుగుతుంది 26,28 తేదీలలో తగాదాలు భూములవల్ల దన వ్యయం.

సింహం: (మఘ. పుబ్బ, ఉత్తర 1 పా.)

పైన వేసుకొన్న బాధ్యతలను, గౌరవం చెడకుండా. ఎలా నిర్వహించడమన్నదే వ్యాకుల పెడుతుంది ఉద్యోగంలో అదాయం పెరుగుతుంది. స్థానం మార్పు వస్తుంది. వ్యాపారాలలో కూడా వుండన్నవారు మీ దగ్గర నుంచి తొలగుతారు. అయితే మీరు ఇబ్బందే పడరు. వస్తువాహనాలు కొనడంలో చాలా హుషారుగా వుంటారు. 28 29 తేదీలలో, డబ్బిబ్బందులు, తగాదాలు.

కన్య : (ఉత్తర 2, 3, 4 పా. హస్త చిత్త 1. 2 పా.)

ఈ వారం వృత్తి విషయంలో చిక్కులు ప్రారంభమయ్యే సూచన లున్నవి క్రమక్రమంగా అవుతుంది ఆదాయం తగ్గుతుంది అప్పులు పెరుగుతాయి ఎదుటివారి పొట్టకు దెబ్బలు తగులుతాయి అహం అనే కూలత బాగా తగ్గుతుంది. కుటుంబంలో అనుకూల వాతావరణ కనబడదు. స్థిరాస్తికి ఇబ్బందులు రాకుండా చూడండి 25 26 తేదీలలో శుభవార్తలు ప్రయాణాలు.

తులా: (చిత్త 3, 4 పా. స్వాతి విశాఖ 1, 2, 3 పా)

సంఘ జీవితం ఈ వారం ఉన్నతస్థితికి వస్తుంది చాలామంది మీవల్ల లాభం పొందుతారు. వివాద వ్యవహారాలలో మీరు బాగా ఉపరి బుద్ధితో మెలగి వాటిని మీరు చేసుకోడానికి ప్రయత్నిస్తారు. వృత్తి ఉద్యోగాలను వృద్ధిచేసుకోడానికి ప్రయత్నం చెయ్యండి. బంధువుల

తప్పిపోయినాడు

మోటారు షెడులో పనిచేస్తాడు.

పి ఈశ్వరరావు

వయస్సు 18 సం॥లు ఎత్తు 5'-2" దామనచాయ. ఎడమవైపు బుగమీద వుట్టుమచ్చ గలదు. ముక్కుమీద కాలిన చిన్నమచ్చ గలదు. ఈ కుర్రవాని ఆచూకీ తెలిసినవారికి తగిన బహుమతి ఇవ్వగలము. బాబూ! నీవు వెళ్ళిన దగ్గరనుండి నీ కోసం నాన్న బెంగపెట్టుకొని మంచము పట్టినాడు. కాబట్టి నీవు వెంటనే బయలుదేరి రావలసింది. నీ అడ్రసు తెలిసిన నీకు రావటానికి పైకము పంపిస్తాము మీ అన్న.

పాలెపు అప్పారావు C/o కాశీశ్వరి బస్సు టూరిస్టు ఆఫీసు. ఫోన్ : నెం. 61651, గవర్నరుపేట. విజయవాడ 2.

నిర్యాణము

శ్రీ బుద్ధరాజు వేంకట సూర్య బాస్కర జగన్నాధరాజు (59సం॥) (చిట్టిబాబుగారు) గెద్దనపల్లి.

ది. 15-10-76 తేదీ శుక్రవారం, ఆకస్మికముగ స్వర్గస్థులైరని తెలుపుటకు విచారించుచున్నాము.

దశాహము

ది. 25-10-1976 తేదీ సోమవారం వారికి పునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మలోక సిద్ధి కలుగుగాక.

ఇట,

శ్రీ బుద్ధరాజు చిరంజీవి బాబు (సోదరుడు)
శ్రీ బుద్ధరాజు వెంకట సత్య బాస్కర కృష్ణం రాజు (తాతబాబు) కుమారుడు
భార్య, కుమార్తెలు, అల్లుళ్ళు.

త్వరపడండి!!

కొత్త సభ్యత్వ నమోదు కొరకై

వేంకటేశ్వరా గ్రూపు

త్వరలో ఆపుచేయబడుతుంది.

నేడే చేరండి!

నమోదు అయ్యేందుకు పరిమిత సభ్యత్వం మాత్రమే

స్కీము ఏ విధంగా పనిచేస్తుందో చూడండి

మొదటి వాయిదాగా రు. 20/- లు చెల్లించాలి. ఆ తరాత 20 నెలలు నెలకు రు. 21/ లు, 22 వ నెల రు. 10/- లు చెల్లించాలి. 22 నెలల్లో మీరు పెట్టే పెటుబడి రు. 450/- లు మాత్రమే. నమోదు అయిన వెంటనే సభ్యులందరూ 16" హాండ్‌బ్యాగ్ ఉచితం.

మీ సమీప ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచిలో లేదా మీ సమీపపు గుజరాత్ సేవింగ్స్ బ్రాంచిలో గాని చిగురవారికి గాని రు. 25/ లు చెల్లించాలి.

బహుమతులు చూడండి

మొదటి బహుమతి : రు. 1,00,000
ఒక బహుమతి రు. 50,000
మూడు బహుమతులు : రు. 25,000
రెండు బహుమతులు : రు. 18,000

మరియు 50 నెలవారి డ్రాలలో ఒకదాని తర్వాత ఒకటి గెలుపొందేందుకు 4,000 లు మరియు ఆపైన బహుమతులు లేక మీరు చెల్లించిన సొమ్ము తిరిగి పొందగలరు. బ్యాంక్‌చే గ్యారంటీ చేయబడినది. ఆపైన రు. 200/- ప్రత్యేక బోనస్.

గుజరాత్ సేవింగ్స్

బిసెంట్ రోడ్డు, గాంధీనగరం, కోటవారివీధి, విజయవాడ-3.

ఆంధ్ర మెయిన్ బ్రాంచీలు :

* 1-7-51 బ్యాంక్ స్ట్రీట్, కోఠి, న్యూఖాతా మహల్ హోటల్ ఎదురుగా ఫోన్ : 53706 హైదరాబాద్ 500 001
* 40-22-6 స్టేషన్ రోడ్ వైజాగ్-530 004

ప్రతి దినము ఉ॥ గం॥ 9-00ల నుంచి రాత్రి గం॥ 1-00వరకు పనిచేయును.

బ్రాంచీలు :

* 38-39 చంద్రలోక్ బిల్డింగ్, H1 పరోజినీదేవి రోడ్, కోఠిమాండల్ ఎదుట, సికింద్రాబాద్-3. ఫోను : 72659
* 3-4-677 బోర్డ్ ఆఫ్ రెవిన్యూ (ఎక్సైజ్) ఎదుట నారాయణగూడ హైదరాబాద్-500 029. ఫోను : 34405
* సులాన్ రోడ్, పంతోన్ స్వీట్స్ ఎదుట సికింద్రాబాద్-3.
* డాక్టరు సి.బేదార్ క్లినిక్ పైన గాంధీ చౌక్, విశాఖపట్నం
* అనంత లక్ష్మి బిల్డింగ్ హనుమకొండ వారంగల్లు జిల్లా
* అ.జామన్ బిల్డింగ్, లాలాపేట - గుంటూరు-3.
* మెస్సర్స్ దయాళ్ అండ్ కో. స్టేషన్ రోడ్ - ఏలూరు.
* ఏజెన్సీ తరాని ట్రేడర్స్, ట్రంక్ రోడ్ నెల్లూరు.
* ఆంధ్రప్రదేశ్ ఎజన్సీ, దేవత బిల్డింగ్ మెయిన్ రోడ్, రాజమండ్రి-1 లేదా
* హెచ్. ఓ. 518 కల్పాదేవి రోడ్ బొంబాయి-400 002 ఫోను : 310605 310633

ఆమెను ఈ ప్రపంచంలోకి తీసుకు వచ్చారు. ఆమెకు చక్కని భవిష్యతును ఏర్పరచాలి

ఉత్తర ప్రత్యుత్తరాలు కోఠి, హైదరాబాద్ మరియు విజయవాడ, విశాఖపట్నం లేదా హెచ్. ఓ. బొంబాయి-400 002 కు మా తపే. బ్రాంచీలు భారతదేశ మంతటా కలవు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.

హుబ్లీలో కర్ణాటకతో రంజీట్రోఫీ మ్యాచ్

ఆంధ్రచే మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 126

హుబ్లీ, అక్టోబరు 24— ఆంధ్ర కర్ణాటకల మధ్య నేడిక్కడ ప్రారంభమైన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో నేటి తొలి దినం సమయానికి ఆంధ్ర జట్టు 6 వికెట్లనష్టానికి 126 పరుగులు చేసింది.

కర్ణాటక జట్టు టాస్ గెల్చి ఆంధ్రజట్టును బ్యాటింగ్‌కు ఎంచింది.

కె ఎన్ రవి, ఉమేంద్రశేఖర్ బౌలింగ్‌లో సుధాకరరావు వికెట్లో 6 పరుగులకు అవుటయ్యారు

వి రామ్‌ప్రసాద్ 20 పరుగులకు జయప్రకాష్ బౌలింగులో వంకట్‌పాయ్ క్యాచ్ చేశారు.

బాస్కరి మూర్తి 46 పరుగులు చేశారు

రవికుమారిను ఉమేంద్రశేఖర్ 6 పరుగులకు లక్ష్మీపతి బౌలి చేశారు.

మెహర్‌బాబా ఎదురు చేయకుండానే ఉమేంద్రశేఖర్ బౌలింగులో విజయకృష్ణ క్యాచ్‌లో అవుటయ్యారు

ఆర్ వి వి కె ప్రసాద్ ఒక పరుగుకు ఎస్పన్ బౌలింగు ఎల్‌బిడబ్ల్యు అయ్యారు

శంకర్ పరుగులు ఏమీ చేయలేదుగాని బ్యాట్ చేస్తున్నారు మొత్తం ఎక్స్‌ట్రాలు ఒకటి

వికెట్లు పడిన దశలు 1-23 2-42 3-57, 4-57 5-68

హైదరాబాద్‌చే వికెట్ నష్టానికి 97

పరంగలు అక్టోబరు 24— తొలి హైదరాబాద్ జట్టు మధ్య నేడిక్కడి ప్రారంభమైన రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 1 వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది

ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ కృష్ణమూర్తి 19 పరుగులకు అవుట్ అయ్యారు

షాహిద్ అన్వర్ 4 పరుగులకు విజయ్‌పాల్ 26 పరుగులకు బ్యాట్ చేస్తున్నారు

ఆసియా బ్యాడ్‌మింటన్ పోటీలు

పాకిస్తాన్ విరమణ

ఇస్లామాబాద్, అక్టోబరు 24— ఆసియా బ్యాడ్‌మింటన్ పోటీలను పాకిస్తాన్ తన పంతం నెగ్గించుకొన్నట్టు అయిందర్థాలు నిన్న ప్రకటించాయి. ఆర్థిక పైన ఇండోనేషియా నిన్న ప్రకటించాయి. ఆర్థిక పైన ఇండోనేషియా కారణంగా ఉపసంహరించుకొన్నట్టు తెలుస్తున్నది

ఈపోటీలు వచ్చేవారం హైదరాబాద్‌లో ప్రారంభమవుతాయి.

సమాఖ్య కార్యదర్శి విస్మయం

హైదరాబాద్ అక్టోబరు 24— ఆర్థిక సమస్యపై ఇండోనేషియా పోటీల నుంచి పాకిస్తాన్ విరమించుకొంటున్నట్టు ఇస్లామాబాదు నుంచి వెలువడిన వార్తపట్ల ఆసియా బ్యాడ్‌మింటన్ సమాఖ్య కార్యదర్శి అహ్మాది హుస్సేన్ నిన్న విస్మయం వ్యక్తం చేశారు.

పోటీలు ఈ నెల 29 నుంచి ప్రారంభమవుతాయి.

పోటీలలో పాల్గొనే క్రీడాకారుల ప్రయాణ ఖర్చులలో సగం పోటీ నిర్వాహకులే భరిస్తున్నారని, దనతావం వలనే పాకిస్తాన్ ఉపసంహరించుకొన్నట్టు యితే రైలులో ప్రయాణంచేసి విమాన టిక్కెట్లలో సగం వరకు తగ్గించవస్తున్న మొత్తంతో అసలు ప్రయాణపు టిక్కెట్లే లేకుండా చేసుకొనవచ్చునని కూడా వివరించారు.

భోజనం, వసతి మున్నగు ఖర్చులను కూడా సమాఖ్య భరిస్తున్నదని శ్రీహుస్సేన్ పేర్కొన్నారు.

దులీప్‌ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్

అహ్మదాబాద్, అక్టోబరు 24— తూర్పు మండలానికి పశ్చిమ మండలానికి మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో నిన్న ఆట ముగిసేవరికి పశ్చిమ తూర్పు మండలం జట్టు నష్టానికి 242 పరుగులు చేసింది.

మూడవ వికెట్టుకు స్కిప్పర్ అంబర్ రాయ్ ఎకాకి పోరాట కలసి సెంచరీ చేశారు.

కృష్ణాజిల్లా జూనియర్ వాలీబాల్ జట్టు ఎన్నిక

విజయవాడ అక్టోబరు 24— కృష్ణాజిల్లా జూనియర్ వాలీబాల్ జట్టు ఎన్నిక ఈనెల 24వ తేదీన ఇక్కడ మునిసిపల్ పేరియంలో జరుగుతుందని శ్రీనివాస గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు ఆరోజు సాయంత్రం వాలుగు గంటలకు క్రీడాకారులు స్థానియంకు రావాలి ఎన్నికచేసిన జట్టు తరువాతిలో జరిగే జూనియర్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపిస్తారు.

నిత్యధరలు

ధాన్యం

విజయవాడ అక్టోబరు 23—

మసూరి	క్వింటాలు	100-00
అక్కుపట్టు		88-00
సమారి బియ్యం		170-00
అక్కుపట్టు		153-00

పేరు పెనగమాను

విజయవాడ	83-00
పెద్దాపురం	800-00

అపరాలు

విజయవాడ, అక్టోబరు 23—

కందులు	క్వింటాలు	165-00
మినుములు		220-00
పెసలు		128-00
పెసరపప్పు		140-00
పచ్చిపప్పు		730-00

కొబ్బరికాయలు

	కొత్త	పాత
విజయవాడ	800-00	900-00
వాలాజాబాద్	600-00	800-00
రాజమండ్రి	700-00	800-00

చండీఘర్‌లో సెమీ ఫైనల్స్

చండీఘర్, అక్టోబరు 24— ఉత్తర మండలానికి సెంట్రల్ జోన్‌కు మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్‌లో నిన్న ఆట ముగిసేవరికి ఉత్తర మండలం 4 వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది.

చేతన్ బేడీ 146 పరుగులకు నిలకడ్డంగా 80 పరుగులకు బ్యాట్ చేస్తున్నారు

నిర్యాణము

మా తండ్రి గారైన బిత్రా వెంకట సుబ్బారావు గారు ది. 16-10-76 శనివారం నాడు పరమపదించినారు. పెద పర్వము ది. 28-10-76 గురువారం నాడు జరుపబడును

ఇట

భార్య : లక్ష్మీనరసమ్మ
కుమారులు : బిత్రా లక్ష్మీనారాయణ రావు బిత్రా సుధేంద్రరావు
కుమార్తెలు : రాజలక్ష్మి, విశాలాక్షి, శారద

జననం : 2-11-1918 మరణం : 16-10-76

విజయవాడ-4. గుంటూరు.

కనుగోలుదారుల భద్రతే మాలక్ష్యం!

లక్ష్మీ జనరల్ స్టోర్స్

బిసెంట్ రోడ్, విజయవాడ-2.

నవ్యత, నాణ్యత, గ్యారంటీ! వెండిజరీ పట్టుచీరెల సప్లయి మా ప్రత్యేకత!

అతి త్వరలో!

అన్నిముఖ్య కేంద్రాలలో

స్థానీయ పద్ధతి ఘంటసాల ఆణిముత్యాలు!...
* పయనించే ఓ చిలుకా వగిరిపాట పాడైపోయెను గూడూ...
* పదే పదే వేయాలి గాలిపటమా...

శ్రీసారథి స్టూడియోస్..

కులదైవం

(సరికొత్త కోణాలతో)

శ్రీవాణీ రిలీజ్

తూర్పు పడమర ఎదురెదురు
నింగి నేలా ఎదురెదురూ
కలియని దిక్కులు కలవవని
తెలిసి ఆరాటం దేనికని?



కథ: కపిలచంద్

నిర్మాత కె. రాఘవ

దర్శకత్వం దాసరి నారాయణరావు

తూర్పుపడమర



శుభ చిత్రాలయ

ఆడవాళ్ళు అపనిందలు

స్క్రీన్‌ప్లే దర్శకత్వం B.S. నారాయణ నిర్మాత H.K. చంద్రశేఖర్

లలిత్ శ్రీధరలక్ష్మి

ఆదివారం — వినోదం

విజయవాడ .... వినోదా గుంటూరు .... లిటిల్ కృష్ణా

పద్మశ్రీ డాక్టర్ భానుమతి నటించిన భరణి వారి

వరుడు కావాలి

పూర్తి హాస్య భరిత చిత్రం చూడండి.



గమనిక ; విజయవాడ - అన్నపూర్ణ (ఎ.సి.) థియేటర్‌లో 28-10-76న ఉదయం 9-30 గం॥ల నుండి 11-30 వరకు మొదటి వారం రోజులకు డీలక్స్ సర్కిల్‌కు అడ్వాన్స్ బుకింగ్ కలదు.

'హీరో కృష్ణ అభిమానులకు విజ్ఞప్తి'

మా చిత్రం "భలే దొంగలు" చిత్రంలోని హీరో కృష్ణ ఫొటోలు పంపించమంటూ వందలాది అభిమానులు, అభిమాన సంఘాలవారు వ్రాసిన ఉత్తరాలు అందాయి. ఫొటో పేపరు కొరతవలన ఫ్రీస్ పంపలేక పోయినందులకు అన్యథా భావించవలదని కోరుతున్నాము.

ఇట్లు,

తిమూర్తి ప్రొడక్షన్స్,

35-A, గిరిరోడ్, టి. నగర్ మద్రాసు-17.

చక్రపాణి ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు

పెళ్ళికానితండ్రి

నిర్మాతలు: పి. వీరవెంకయాదవ, పి. లక్ష్మారెడ్డి

దర్శకత్వం: బి. పద్మనాభం

కథ: మెహమూద్, మాటలు: వీటూరి

సహనిర్మాత: యస్. బి. కృష్ణకుమార్

ఎడిటింగ్: సురేంద్రనాథ్ రెడ్డి

సంగీతం: బి. శంకర్



LAKSHMI PUBS